Follow: @ANNTELUGU
15-04-2026
ANN తెలుగు
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 108 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్

*40 నిమిషాల పాటు చర్చలు*

**ఢిల్లీ, మహా:** భారత ప్రధాని నరేంద్రమోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ఫోన్ చేశారు. అమెరికాఇరాన్ మధ్య శాంతి చర్చల కోసం ప్రయత్నాలు జరుగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ, అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్లో మాట్లాడారు. సుమారు 40 నిమిషాల పాటు ట్రంప్‌తో పలు అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై మోదీ మాట్లాడారు. అమెరికాఇరాన్ కాల్పుల విరమణ తర్వాత ట్రంప్‌తో మోదీ ఫోన్లో మాట్లాడటం ఇదే తొలిసారి. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక బంధం అత్యంత పటిష్టంగా ఉందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువల ఆధారంగా ఏర్పడిన ఈ బంధం రానున్న రోజుల్లో మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటూ ముందుకెళ్తాయని సెర్గియో గోర్ పేర్కొన్నారు. ట్రంప్ ఫోన్ చేసిన అంశాన్ని మోదీ ట్వీట్ ద్వారా వెల్లడించారు. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పడానికి, ఉద్రిక్తతలను తగ్గించడానికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో స్పష్టం చేశారు.

**టాప్ న్యూస్**



### రాష్ట్ర ప్రజలు ఎండలలో బయటికి రావద్దు

- మంత్రి సీతక్క

02



### కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరికీ మంత్రి పదవి

- ఎమ్మెల్యేగా గెలవాలంటే 100 కోట్లు అవుతున్నాయ్
- జగ్గారెడ్డి కామెంట్స్

02



### బీహార్ సీఎంగా సామ్రాట్ చౌదరి

- బీహార్ గడ్డపై బీజేపీ సరికొత్త ప్రయోగం
- నితీష్ రాజీనామా

02




# దేశ రాజకీయాల్లో భారీ మార్పు

## చరిత్రలోనే అతిపెద్ద సంస్కరణ

- లోక్‌సభలో 543 నుండి 850కు పెరగనున్న స్థానాలు
- సౌత్, నార్త్ మధ్య పెరగనున్న సీట్ల అంతరం
- రేపటి నుండి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

**మహా నెట్ వర్క్ :** భారత రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చివేసే ప్రణాళికను కేంద్రం రెడీ చేసింది. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై కేంద్రం తాజాగా సంచలన ప్రతిపాదనలు రూపొందించింది. జనాభా పెరుగుదలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ఈ కసరత్తు మొదలైంది. ఈ మార్పులు కనుక అమల్లోకి వస్తే, భారత పార్లమెంటరీ వ్యవస్థలో సరికొత్త అధ్యాయం మొదలవుతుంది. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యను భారీగా పెంచాలని ప్రభుత్వం భావించడం. ఇప్పటివరకు ఉన్న 543 స్థానాలను ఏకంగా 850కి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రాలకు కేటాయించే స్థానాలను 815కి, కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించే స్థానాలను 35కి పెంచాలని ప్రతిపాదించింది. పెరుగుతున్న ఓటర్ల సంఖ్యకు తగ్గట్టుగా ఎంపీల సంఖ్య కూడా పెరగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ భారీ మార్పును చట్టబద్ధం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం 131వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకురావడానికి రంగం సిద్ధం చేసింది. ఈ నెల 16వ తేదీన రెండు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఇప్పటికే ఎంపీలకు తెలియజేసి, సంబంధిత బిల్లుల ప్రతులను వారికి పంపించింది.

మిగతా 2లో

# ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం హాట్ కామెంట్స్.. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు

### పదేళ్ళ విధ్వంసం..వందేళ్ళ నష్టానికి దారి తీసింది.. దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లు

**హైదరాబాద్, మహా :** దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లని, స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని, మా కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేకపోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు.



### పదేళ్ళ విధ్వంసం

పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. గతంలో జరిగిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ మేము ముందుకు వెళ్తుంటే కొంత మంది వెనకాల నుంచి కుట్రలు చేస్తూ గోతులు తవ్వుతున్నారు. అలాంటి వారిని అదే గోతిలో పాతిపెట్టే బాధ్యత మీరు తీసుకోండి.

మిగతా 2లో

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగొద్దు

*లోక్‌సభ సీట్ల పెంపుపై సీఎం రేవంత్ అభ్యంతరం.. ప్రధాని మోదీకి మరో లేఖ*

**హైదరాబాద్, మహా:** నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కే ప్రయత్నం జరగకూడదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి మంగళవారం ఒక కీలక లేఖ రాశారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన లోక్‌సభ స్థానాల పెంపు అంశంపై తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూనే, రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణ కోసం మూడు ప్రధాన డిమాండ్లను కేంద్రం ముందుంచారు.

మిగతా 2లో



A. Revanth Reddy
Chief Minister of Telangana

14 April 2026

Dear Shri Narendra Modi ji,

**Subject:** Building a national, political consensus on increasing seats for Lok Sabha, with a hybrid model, and an immediate implementation of Women Quota, without linking it to increase of legislative seats – Reg

********

I am writing to you with a sense of urgency and responsibility on matters with far-reaching implications for the future of our democracy and country.

There are three different issues, about which confusions are being created in the minds of people as if they are compulsorily inter-connected, which they are not:

1. Women's Reservations
2. National Delimitation
3. Increase in seats for Lok Sabha

Regarding the Women's Reservation Bill, I state in unequivocal terms that the Indian National Congress fully supports the Women's Reservation Bill. Kindly immediate implement it for Lok Sabha, as is, with current 543 seats, and even for all State Assemblies. Political empowerment of women is not merely a legislative reform but a moral imperative of our polity.

Regarding the national delimitation, there have been delimitations before without changing number of seats and only changed boundaries of constituencies within states. The country can undertake such an exercise.

The real contentious issue is the proposal to increase Lok Sabha seats to 850 seats and this to be done using a pro rata basis.




# నిప్పుల కొలిమిలా తెలంగాణ

*నల్గొండలో 43.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత*



**హైదరాబాద్, మహా:** రాష్ట్రవ్యాప్తంగా భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. ఏప్రిల్ మధ్యలోనే ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరుతుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటగా, రాజధాని హైదరాబాద్‌లోనూ 41 డిగ్రీల మేర సెగలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నల్గొండ జిల్లా అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతతో అగ్రస్థానంలో నిలిచింది. జగిత్యాలలో 43.4 డిగ్రీలు నమోదు కాగా, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 43.3 డిగ్రీల

మిగతా 2లో

# దక్షిణాదికి అన్యాయం జరగదు

- రేవంత్ విమర్శల్లో వాస్తవం లేదు!
- కాంగ్రెస్ డ్రామాలను ప్రజలు నమ్మరు
- రాజ్యాంగంపై రేవంత్ రెడ్డికి అవగాహన లేదు
- కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలను రాజకీయం చేస్తున్నారని, ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి మండిపడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాబాసాహెబ్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మీడియా ముఖంగా రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.




రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ మోడల్' లేదా జీఎస్డీపీ ప్రాతిపదికన సీట్ల కేటాయింపు అనేది రాజ్యాంగ విరుద్ధమని, దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఆలోచనలని ఆయన తీవ్రంగా ఖండించారు.

మిగతా 2లో

# వారసత్వం కంటే వ్యక్తిత్వమే ముఖ్యం

**పిల్లలు చూసి నేర్చుకోవాలి.. అదే నా పద్ధతి: రామ్ చరణ్**

**హైదరాబాద్, మహా:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తండ్రి నుంచి నేర్చుకున్న క్రమశిక్షణను, విలువలను తన పిల్లలకు కూడా అందించాలనుకుంటున్నారు. పిల్లలను కేవలం సంపన్న కుటుంబంలో పుట్టిన 'రిచ్ కిడ్స్'గా మాత్రమే కాకుండా, సమాజంలో స్వతంత్రంగా ఎదిగేలా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో పిల్లల పట్ల తాను కొంత కఠినంగా, అంటే 'రఫ్ డాడీ'గా ఉండటానికి ఇష్టపడతానని చరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంపాదన, సౌకర్యాల కంటే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడమే ముఖ్యమని ఆయన భావిస్తున్నారు. పిల్లల వ్యక్తిత్వ వికాసంపై స్పందిస్తూ, పిల్లలు కేవలం మాటల ద్వారా కాకుండా తల్లిదండ్రుల ప్రవర్తనను గమనించడం ద్వారానే ఎక్కువ విషయాలు నేర్చుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. తాను కూడా తన తండ్రిని చూసే క్రమశిక్షణ, పని పట్ల నిబద్ధతను నేర్చుకున్నానని, తన పిల్లలు కూడా అదే బాటలో పయనించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విలాసవంతమైన జీవితం కంటే కష్టపడే తత్వాన్ని వారికి అలవాటు చేయడమే తండ్రిగా తన బాధ్యత అని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. చరణ్ వ్యక్తం చేసిన ఈ భావాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఆయన పెంపకశైలిపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# దేశ రాజకీయాల్లో భారీ మార్పు

(మొదటిపేజీ తరువాయి)

ఈ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందితే, దేశంలోని నియోజకవర్గాల భౌగోళిక సరిహద్దులు మారిపోవడమే కాకుండా, కొత్త నియోజకవర్గాలు కూడా ఏర్పడతాయి.

**సౌత్ కు తగ్గనున్న ప్రాధాన్యం**

కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించినప్పుడే సీట్ల సంఖ్య పెరుగుతుందన్న సంకేతాలు వెలువడగా, ఇప్పుడు అది ముసాయిదా బిల్లు రూపంలో కార్యరూపం దాల్చింది. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలను ఏకంగా 850కి పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. 2021లో జరగాల్సిన జనాభా గణనను పూర్తి చేసి, ఆ లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చాలని ముసాయిదాలో పేర్కొన్నారు. ఈ ప్రతిపాదన ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో ఒక పెద్ద భూకంపాన్ని సృష్టించింది. ఈ ముసాయిదా బిల్లు ప్రకారం సీట్ల పెంపుదల ప్రధానంగా జనాభా ప్రాతిపదికన జరగనుంది. దీంతో ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు లోక్‌సభలో అత్యధిక ప్రాధాన్యత లభించే అవకాశం ఉంది. ఒక్క ఉత్తరప్రదేశ్ నుంచే ఎంపీల సంఖ్య 80 నుంచి 140 దాటే అవకాశం ఉందని అంచనా. ఈ లెక్కలు చూస్తుంటే భవిష్యత్తులో కేంద్రంలో అధికారం చేపట్టే పార్టీ కేవలం ఉత్తరాది రాష్ట్రాలపై దృష్టి పెడితే సరిపోతుందన్న ఆందోళన రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఇది దేశ సమాఖ్య వ్యవస్థలో అసమతుల్యతకు దారితీస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో ఈ బిల్లుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసినందుకు మాకు బహుమతి ఇవ్వాల్సింది పోయి, సీట్ల కోటాను తగ్గించి శిక్షిస్తారా అని ఇక్కడి నాయకులు ప్రశ్నిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్లు కేటాయిస్తే, ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందిన దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంట్‌లో తమ గళాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఆదాయం మరియు అభివృద్ధిని కూడా ప్రాతిపదికగా తీసుకోవాలని ఆయన 'హైబ్రిడ్ మోడల్'ను ప్రతిపాదించారు.

ప్రభుత్వం పంపిన ముసాయిదా బిల్లులో కేవలం సీట్ల సంఖ్య పెంపు మాత్రమే కాకుండా, మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన కీలక అంశాలను కూడా పొందుపరిచారు. నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన వెంటనే 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంటే 850 సీట్లలో సుమారు 280 స్థానాలు మహిళలకు దక్కనున్నాయి. ఇది భారత రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే ఒక గొప్ప అడుగు అని బీజేపీ వర్గాలు వాదిస్తున్నాయి. అయితే ఈ రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం వల్ల అమల్లో జాప్యం జరుగుతుందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా కూడా ఈ సీట్ల పెంపు తప్పనిసరి అని ప్రభుత్వం వాదిస్తోంది. ప్రస్తుతం ఒక్కో ఎంపీ దాదాపు 20 నుంచి 25 లక్షల మంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇది ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే చాలా ఎక్కువ. ఎంపీల సంఖ్య 850కి పెరిగితే, ఒక్కో నియోజకవర్గ పరిధి తగ్గి, ప్రజలకు మరియు ప్రజాప్రతినిధులకు మధ్య అనుసంధానం పెరుగుతుందని ముసాయిదాలో వివరించారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని, నిధుల వినియోగం కూడా పారదర్శకంగా ఉంటుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. రాజకీయ పార్టీల మధ్య ఈ బిల్లుపై ఏకాభిప్రాయం సాధించడం కేంద్రానికి పెద్ద సవాలుగా మారింది. ప్రాంతీయ పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా ప్రాంతాల వారీగా సీట్ల పెంపులో ఉన్న వ్యత్యాసాలను సరిదిద్దకపోతే దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని దక్షిణాది నేతలు హెచ్చరిస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వంటి నేతలు మాత్రం ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న భయాందోళనలు మాత్రం తగ్గడం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుపై జరిగే చర్చ అత్యంత రసవత్తరంగా మారబోతోంది.

సాంకేతిక పరంగా ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది. వచ్చే రెండేళ్లలో జనాభా గణనను పూర్తి చేసి, 2029 సాధారణ ఎన్నికల నాటికే కొత్త నియోజకవర్గాల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అత్యాధునిక మ్యాపింగ్ టెక్నాలజీని మరియు డేటా అనలిటిక్స్‌ను ఉపయోగిస్తున్నారు. నియోజకవర్గాల సరిహద్దుల గుర్తింపులో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా స్వతంత్ర డీలిమిటేషన్ కమిషన్ పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతాయని ప్రభుత్వం హామీ ఇస్తోంది. ఏపీ , తెలంగాణలో కూడా అసెంబ్లీ సీట్ల పెంపుపై దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.

# దక్షిణాదికి అన్యాయం జరగదు

(మొదటిపేజీ తరువాయి)



దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని భయపెట్టడం ద్వారా రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. డిలిమిటేషన్ ప్రక్రియ అనేది శాస్త్రీయంగా జనాభా లెక్కల ప్రకారం జరుగుతుందని, ఇందులో బీజేపీకి ఎటువంటి స్వార్థం లేదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 'రాజకీయ పరికరం'గా రేవంత్ రెడ్డి అభివర్ణించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. దశాబ్దాలుగా మహిళలకు దక్కని గౌరవాన్ని మోదీ ప్రభుత్వం అందిస్తుంటే, దానిపై విమర్శలు చేయడం అన్యాయమని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల గొంతుక నొక్కేస్తున్నారని ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి, పార్లమెంట్‌లో తమ ఎంపీలు ఏ విధంగా పోరాడుతున్నారో తెలుసుకోవాలని సూచించారు. దేశం మొత్తం ఏకతాటిపై ఉండాలని అంబేద్కర్ ఆశించారని, కానీ కాంగ్రెస్ నాయకులు ప్రాంతాల వారీగా చిచ్చు పెడుతున్నారని ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను విస్మరించిందని, కేవలం మాటలకే పరిమితమైందని కిషన్ రెడ్డి విమర్శించారు. దళిత బిడ్డలకు పదవులు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, క్షేత్రస్థాయిలో వారి అభ్యున్నతికి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన వినాశనాన్ని సరిదిద్దుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అదే పాత పద్ధతులను అవలంబిస్తోందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తూ, విగ్రహాల వద్ద నివాళులర్పించడం కేవలం ప్రదర్శన కోసమేనని ఆయన దుయ్యబట్టారు. దళిత, గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెబుతున్న గణాంకాలు కేవలం కాగితాలకే పరిమితమని ఆయన కొట్టిపారేశారు.

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై రేవంత్ రెడ్డి చేస్తున్న వాదనల్లో పస లేదని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధిలో మెరిట్ సాధించిన రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలన్న ప్రతిపాదన సమాఖ్య వ్యవస్థకు ప్రమాదకరమని హెచ్చరించారు. ఇలాంటి ఆలోచనలు దేశంలోని వివిధ రాష్ట్రాల మధ్య అసమానతలను, విద్వేషాలను పెంచుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే కేవలం ఆదాయం కాదు, సామాజిక న్యాయం , సమాన ప్రాతినిధ్యం కూడా అని అంబేద్కర్ చెప్పిన మాటలను రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. కేంద్రంపై నిందలు వేయడం మాని, రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన ముఖ్యమంత్రికి సూచించారు.

రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో వస్తున్న మార్పులు , డిజిటల్ మస్టర్ విధానం వల్ల పారదర్శకత పెరుగుతుందని కిషన్ రెడ్డి వివరించారు. దీనివల్ల అవినీతికి తావుండదని, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే మహిళా మేట్లకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం సామాజిక మార్పుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి సంస్కరణలను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ తన పాత తప్పులను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. కేంద్రం ప్రతి పైసా పేదవాడికి చేరేలా చర్యలు తీసుకుంటుంటే, రాష్ట్రం మాత్రం తన వాటా నిధులను విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

హైదరాబాద్‌లో జరిగిన మైనింగ్ రోడ్‌షో గురించి ప్రస్తావిస్తూ, దేశాన్ని ఖనిజ సంపదలో స్వయం సమృద్ధిగా మార్చేందుకు కేంద్రం కృషి చేస్తోందని కిషన్ రెడ్డి చెప్పారు. 6063 అల్యూమినియం వంటి క్లిష్టమైన ఖనిజాల వెలికితీత ద్వారా దేశ పారిశ్రామిక రంగానికి కొత్త జవజీవాలు అందుతాయని అన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో తెలంగాణ భాగస్వామ్యం కావాలని, కానీ రాష్ట్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని విమర్శించారు. పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం కల్పించకుండా, కేవలం రాజకీయ ప్రసంగాలకు పరిమితమవ్వడం వల్ల యువత నష్టపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యుడు కూడా అత్యున్నత పదవులకు చేరుకోగలుగుతున్నాడని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కిషన్ రెడ్డి అన్నారు. నవభారత నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన కుట్రపూరిత వైఖరిని మార్చుకుని కేంద్రంతో కలిసి పని చేయాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బాబాసాహెబ్ ఆశయాలను నిజం చేసే దిశగా బీజేపీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో తెలంగాణ ప్రజల ఆశీస్సులు తమకు ఎల్లప్పుడూ ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు.

చివరగా, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, విద్యుత్ కోతలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భానుడి ప్రతాపం , రాజకీయ వేడి మధ్య ప్రజలు ఇబ్బంది పడకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయం చేయడం మానుకోవాలని రేవంత్ రెడ్డికి ముగింపు సందేశం ఇచ్చారు.

# ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి



(మొదటిపేజీ తరువాయి)

ముందు వైపు నేను చూసుకుంటా. వెనకాల గోతులు తవ్వే వారిని, నక్కజిత్తులోలను, నల్లికుట్లోలను మీరే ఏదో ఒకటి చేయాలన్నారు. లేదంటే మంచి లక్ష్యంతో పని చేస్తుంటే నష్టం జరుగుతుందన్నారు. గత పాలకులు అంబేద్కర్ కు జయంతి, వర్ధంతికి ఎన్నిసార్లు నివాళి అర్పించారో అర్థం చేసుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు**

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత సర్కారు పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు. కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేద్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగొద్దు

(మొదటిపేజీ తరువాయి)

కేవలం జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పెంచడం వల్ల జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన తెలంగాణ వంటి రాష్ట్రాలకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**సీట్ల పెంపు.. ప్రాధాన్యత తగ్గింపు?**

నియోజకవర్గాల పునర్విభజనను కేవలం సంఖ్యాబలంతో ముడిపెట్టడం సరికాదని రేవంత్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. దశాబ్దాలుగా కేంద్రం పిలుపు మేరకు కుటుంబ నియంత్రణ పాటిస్తూ, అభివృద్ధిలో దూసుకుపోతున్న దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గడం అంటే.. ఆయా రాష్ట్రాల ప్రగతిని తక్కువ చేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించడం వల్ల దేశ రాజకీయాల్లో దక్షిణాది ప్రాధాన్యత గణనీయంగా తగ్గుతుందని, ఇది సమాఖ్య స్ఫూర్తికి విఘాతమని హెచ్చరించారు. డీలిమిటేషన్ ప్రక్రియను సీట్ల పెంపుతో కలపడం వల్ల తలెత్తే పరిణామాలపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని ఆయన కోరారు.

**అఖిలపక్షమే ఏకైక మార్గం**

మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి, నియోజకవర్గాల పెంపు వంటి కీలక నిర్ణయాల విషయంలో తొందరపాటు పనికిరాదని సూచించారు. దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే ఇలాంటి అంశాలపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు సేకరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఇందుకోసం తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రధానిని కోరారు. కేవలం ఒక ప్రాంతానికో, కొన్ని రాష్ట్రాలకో మేలు చేసేలా కాకుండా.. దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య సమతుల్యత దెబ్బతినకుండా ఈ ప్రక్రియ సాగాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**దక్షిణాది ప్రయోజనాలే పరమావధి**

అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల రాజకీయ హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి కాంక్షను, వారి రాజకీయ అస్తిత్వాన్ని విస్మరించకూడదని కోరారు. లోక్‌సభలో ప్రాతినిధ్యం అనేది కేవలం జనాభా మీదనే కాకుండా, ఆయా రాష్ట్రాలు దేశ ప్రగతికి అందిస్తున్న తోడ్పాటును కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. రాజకీయ పార్టీల ఏకాభిప్రాయంతో, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొన్న తర్వాతే డీలిమిటేషన్ విషయంలో ముందడుగు వేయాలని ముఖ్యమంత్రి తన లేఖలో విన్నవించారు.

## రాష్ట్ర ప్రజలు ఎండలలో బయటికి రావద్దు

**మంత్రి సీతక్క**

**ములుగు, మహా :** ఎండలు తీవ్రమైన వేళ మంత్రి సీతక్క ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు భగభగమని మండుతున్న కారణంగా రాష్ట్ర ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఉదయం 10 గంటల అనంతరం ఎవరు బయటకు రావద్దని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ అన్నారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్య కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఉదయం 6 నుండి 10 గంటల వరకు పనులను ముగించుకుని ఇంటివద్దే ఉండాలని సూచించారు. తప్పని పరిస్థితులలో బయటికి వచ్చినట్లయితే తల మీద టోపీ, టవల్, మరేదైనా వస్త్రాలు ఉపయోగించుకోవాలని, వడదెబ్బ తగిలిన వ్యక్తిని తక్షణమే స్థానిక వైద్యశాలకు తరలించాలని సూచించారు. ఉపాధి హామీ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని, ఎండ వేడి తగ్గేవరకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సీతక్క తెలిపారు.

## నిప్పుల కొలిమిలా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

మేర ఎండ తీవ్రత కొనసాగింది. ఆదిలాబాద్‌లో 43.2 డిగ్రీలు, సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, సిరిసిల్ల , సంగారెడ్డి జిల్లాల్లో 42.8 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. గద్వాల, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్ మరియు పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది, అక్కడ 42.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. భాగ్యనగరంలో కూడా ఎండ తీవ్రత మునుపెన్నడూ లేని విధంగా మండిపోతోంది. నగర శివార్లతో పాటు ప్రధాన ప్రాంతాల్లో జనం మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. హయత్‌నగర్‌లో గరిష్ఠంగా 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, సంతోష్ నగర్, బేగంపేట ప్రాంతాల్లో 40.9 డిగ్రీల మేర ఎండలు కాశాయి. షేక్‌పేట, ఆర్సీ పురం, సికింద్రాబాద్, ఆసిఫ్ నగర్ ప్రాంతాల్లో 40.8 డిగ్రీలు, సరూర్ నగర్‌లో 40.7, ముషీరాబాద్ మరియు శేరిలింగంపల్లిలో 40.6, ఉప్పల్ మరియు కూకట్‌పల్లిలో 40.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే ఐదు రోజుల పాటు రాష్ట్రంలో ఇలాంటి తీవ్రమైన ఉష్ణోగ్రతలే కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

## కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరికీ మంత్రి పదవి

**ఎమ్మెల్యేగా గెలవాలంటే 100కోట్లు అవుతున్నాయ్.. జగ్గారెడ్డి కామెంట్స్**

**హైదరాబాద్, మహా:** కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రివర్గంలో కంటిన్యు చేస్తూనే రాజగోపాల్ రెడ్డికి కూడా కేబినెట్‌లోకి తీసుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. కేబినెట్‌లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ ఉంటే తప్పేంటని ప్రశ్నించారు. సీఎంకి కూడా ఇదే చెప్తానన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి.. పలు కీలక అంశాలపై స్పందించారు. డబ్బులు లేకుండా రాజకీయం లేదని ఎవరు డబ్బు పెడితే వాళ్ళు నాయకుడు అవుతున్నారన్నారు. ఎంఎల్ఏగా గెలవాలి అంటే వంద కోట్లు అవుతున్నాయని చెప్పారు. PCC చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ పేరు ప్రతిపాదించిందే నేను అని రెడ్లు అంతా సపోర్ట్ చేస్తేనే మహేశ్ గౌడ్ పీసీసీ అయ్యారన్నారు. మేమంతా ఫ్రెండ్లీగా ఉన్నామని ఎవరూ మా ఫ్రెండ్షిప్‌ను ఖరాబు చేయవద్దన్నారు. బీఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎం ఓసీ, ఆ పార్టీ అధ్యక్షుడు ఓసీ కానీ అప్పుడు ఎవరూ ఎందుకు అడగలేదని నిలదీశారు. పదేండ్లు ఎవరైనా దళితున్ని సీఎం ఎందుకు చేయలేదు అని అడిగారా? అప్పుడు కేసీఆర్‌కు మీడియా భయపడిందన్నారు.

# బీహార్ సీఎంగా సామ్రాట్ చౌదరి

## బీహార్ గడ్డపై బీజేపీ సరికొత్త ప్రయోగం: నితీష్ రాజీనామా



**ఢిల్లీ, మహా:** బీహార్ రాజకీయ ముఖచిత్రం మరోసారి అనూహ్య మలుపు తిరిగింది. దశాబ్దాల కాలంగా రాష్ట్ర రాజకీయాన్ని శాసించిన 'సుపరిపాలన' శకం ముగిసి, నవ బీహార్ నిర్మాణానికి పునాదులు పడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన పట్నా రాజకీయ డ్రామాకు తెరపడింది. ఎట్టకేలకూ బీజేపీ అగ్ర నాయకత్వం తన వ్యూహాన్ని అమలు చేస్తూ, ఓబీసీ బలమైన గళంగా ఎదిగిన సామ్రాట్ చౌదరిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలని నిర్ణయించింది. ఈ పరిణామం ఉత్తర భారత రాజకీయాల్లోనే కాకుండా యావత్ దేశంలో పెను సంచలనంగా మారింది. నితీష్‌కుమార్ నాయకత్వంలోని జేడీయూ , బీజేపీ మధ్య ఉన్న బంధం ఒక క్లిష్టమైన మలుపుకు చేరుకున్న తరుణంలో, బీజేపీ తన సొంత అజెండాను అమలు చేసేందుకు సిద్ధమైంది. సామ్రాట్ చౌదరి వంటి దూకుడు స్వభావం ఉన్న నాయకుడికి పగ్గాలు అప్పగించడం ద్వారా, రాష్ట్రంలో తన పట్టును మరింత బిగించాలని కమలదళం భావిస్తోంది. ఏప్రిల్ 15న జరిగే ఈ ప్రమాణ స్వీకారం కోసం పట్నా నగరం ఇప్పటికే ముస్తాబైంది. హస్తిన నుంచి భారీగా తరలివచ్చే అగ్ర నేతల సమక్షంలో సామ్రాట్ చౌదరి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.సామ్రాట్ చౌదరి ప్రస్థానం బీహార్ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా సాగింది. ఓబీసీ వర్గానికి చెందిన కుష్వాహ సామాజిక వర్గం నుంచి వచ్చిన ఆయన, అనతి కాలంలోనే రాష్ట్ర స్థాయిలో బలమైన నేతగా ఎదిగారు. గతంలో ఉప ముఖ్యమంత్రిగా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఆయన చూపిన పనితీరు అగ్ర నాయకత్వాన్ని ఆకట్టుకుంది. ప్రధానంగా లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి చెందిన ఆర్జేడీని ఎదుర్కోవడంలో సామ్రాట్ అనుసరించిన వ్యూహాలు బీజేపీకి కొండంత బలాన్ని ఇచ్చాయి. ఇప్పుడు ఆయనను నేరుగా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడం ద్వారా సామాజిక సమీకరణాలను తమకు అనుకూలంగా మార్చుకోవాలని బీజేపీ మాస్టర్ ప్లాన్ వేసింది.నితీష్ కుమార్ వైదొలగడం వెనుక ఉన్న కారణాలపై పట్నా గల్లీల్లో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నితీష్, మారుతున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా గౌరవప్రదంగా తప్పుకోవాలని భావించినట్లు తెలుస్తోంది. లేదా జాతీయ రాజకీయాల్లో ఆయనకు ఏదైనా కీలక బాధ్యత అప్పగించే అవకాశం ఉందని సమాచారం. ఏది ఏమైనా, నితీష్ మార్క్ రాజకీయాలకు బీహార్ ప్రజలు ఇప్పుడిప్పుడే వీడ్కోలు పలుకుతున్నారు. ఆయన స్థానంలో వస్తున్న సామ్రాట్ చౌదరి ఏ మేరకు ప్రజల అంచనాలను అందుకుంటారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది. ఇది కేవలం బీహార్ ముఖ్యమంత్రి మార్పు మాత్రమే కాదని, రాబోయే సార్వత్రిక ఎన్నికలకు బీజేపీ సిద్ధం చేస్తున్న ఒక భారీ క్షేత్రం అని స్పష్టమవుతోంది. రాజ్‌భవన్ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. పట్నా వీధులన్నీ సామ్రాట్ చౌదరి ఫ్లెక్సీలు, కటౌట్లతో నిండిపోయి పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి.మరోవైపు విపక్షాలు ఈ పరిణామంపై భగ్గుమంటున్నాయి. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఈ మార్పును 'అపవిత్ర కలయిక'గా అభివర్ణించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును బీజేపీ కాలరాస్తోందని, వెనక నుంచి కుట్రలు చేసి అధికారాన్ని హస్తగతం చేసుకుంటోందని మండిపడ్డారు. తేజస్వి యాదవ్ కూడా రంగంలోకి దిగి, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. దీంతో బీహార్‌లో రాజకీయ సెగలు ఒక్కసారిగా రాజుకున్నాయి. ఒకవైపు సంబరాలు, మరోవైపు నిరసనల మధ్య ఏప్రిల్ 15వ తేదీ బీహార్ రాజకీయ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే రోజుగా నిలిచిపోనుంది.సామ్రాట్ చౌదరి ముందు ఇప్పుడు అనేక సవాళ్లు ఉన్నాయి. బీహార్‌లో శాంతిభద్రతల పరిరక్షణ, అభివృద్ధి పనుల వేగవంతం మరియు విద్యా, ఆరోగ్య రంగాల్లో సంస్కరణలు తీసుకురావడం ఆయన ప్రథమ కర్తవ్యం. కుల రాజకీయాలకు పెట్టింది పేరైన బీహార్‌లో అందరినీ కలుపుకుని పోవడం ఆయనకు పెద్ద పరీక్ష కానుంది. ముఖ్యంగా నితీష్ కుమార్ మద్దతుదారులు మరియు బీజేపీ కార్యకర్తల మధ్య సమన్వయం సాధించడం అత్యంత కీలకం. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా తన ఉనికిని చాటుకోవాలని సామ్రాట్ భావిస్తున్నారు. ఆయన తీసుకునే మొదటి నిర్ణయం ఎలా ఉంటుందో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.బీహార్‌లో జరిగిన ఈ మార్పు పొరుగు రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాజకీయాలపై కూడా ప్రభావం చూపనుంది. హిందీ హృదయ భూమిలో బీజేపీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ఇదొక సువర్ణావకాశం. సామాజిక న్యాయం పేరుతో ఓట్ల వేట సాగిస్తున్న పార్టీలకు సామ్రాట్ చౌదరి రూపంలో బీజేపీ గట్టి సమాధానం ఇచ్చింది. దళితులు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేస్తున్నామని చాటిచెప్పడానికి ఈ నియామకాన్ని ఒక ఆయుధంగా వాడుకోనుంది. ఈ రాజకీయ పరిణామం తర్వాత జాతీయ స్థాయిలో ఇతర ప్రాంతీయ పార్టీలు తమ వ్యూహాలను పునఃసమీక్షించుకునే పనిలో పడ్డాయి.

# అనంతపేటలో ఆడబిడ్డల పండుగ

## పుట్టిన ప్రతి పాపకు ఐదు వేలు.. రెండు శ్రీగంధం చెట్లు

## ఆడపిల్ల భారం కాదు.. ఆ ఇంటి అదృష్టం.. సర్పంచ్ సునీత వినూత్న విప్లవం!






**నిర్మల్, మహా:** నిర్మల్ జిల్లాలోని మారుమూల గ్రామమైన అనంతపేట ఇప్పుడు వార్తల్లో నిలుస్తోంది. ఇక్కడ పుట్టే ప్రతి ఆడబిడ్డకు సర్పంచ్ మాదస్తు సునీత స్వయంగా ఇంటికి వెళ్లి అభినందనలు తెలియజేయడమే కాకుండా, ఆ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తున్నారు. సమాజంలో ఆడపిల్లల పట్ల ఇంకా వేళ్లూనుకుని ఉన్న వివక్షను రూపుమాపడమే లక్ష్యంగా ఆమె ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్తులు తమ ఆడపిల్లలను భారంగా భావించకూడదనే సంకల్పంతో తన వంతుగా ఈ అడుగు వేశారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఈ కార్యక్రమానికి ఆమె అధికారికంగా శ్రీకారం చుట్టారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, గ్రామంలో ఆడబిడ్డ పుట్టిన వెంటనే ఆ ఇంటికి వెళ్లి నగదు బహుమతిని అందజేస్తున్నారు. పసిపాప భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలన్న తపన గ్రామస్తులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఒక పక్క ఎండలు మండుతున్నా, మందు బాబులు బీర్ల షాపు పరుగులు తీస్తున్నా, ఈ సర్పంచ్ మాత్రం సేవా మార్గంలో వెలుగులు నింపుతున్నారు. సర్పంచ్ సునీత తన సొంత ఖర్చులతో ప్రతి ఆడబిడ్డకు "ఐదు వేల రూపాయల నగదు బహుమతిని" అందజేస్తున్నారు. ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబానికి తక్షణ అవసరాలకు, పౌష్టికాహారానికి లేదా మందులకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల్లో ఆడపిల్ల పుట్టినప్పుడు కలిగే ఆర్థిక భయాన్ని పోగొట్టడానికి ఈ చిన్న సాయం ఒక గొప్ప ఊరటగా మారుతోంది. ఇది ఆ ఇంటి మహాలక్ష్మికి ఇచ్చే మొదటి కానుకగా గ్రామస్తులు అభివర్ణిస్తున్నారు.

అయితే కేవలం నగదు సాయంతోనే ఆమె ఆగలేదు. ప్రతి పసిపాప పేరు మీద 'రెండు శ్రీగంధం మొక్కలను' కూడా బహుమతిగా ఇస్తున్నారు. ఈ మొక్కలను ఆ ఇంటి ఆవరణలో నాటి, పాప పెరిగి పెద్దయ్యే సరికి ఆ చెట్లు కూడా కోట్లాది రూపాయల విలువైన సంపదగా మారుతాయని ఆమె వివరిస్తున్నారు. ఇది ఆ పాప భవిష్యత్తులో ఉన్నత విద్య లేదా వివాహ అవసరాలకు గొప్ప పెట్టుబడిగా నిలుస్తుంది. డబ్బు కరిగిపోయినా, కానీ, పెరిగే చెట్లు ఆ పాపకు శాశ్వత భరోసానిస్తుందని ఆమె నమ్ముతున్నారు.

శ్రీగంధం చెట్లు కాలక్రమేణా భారీ ఆదాయాన్ని తెచ్చిపెడతాయన్న సుదూర ఆలోచనతోనే ఆమె ఈ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. పాపతో పాటు చెట్టు కూడా పెరుగుతూ, ఆ పాప యుక్త వయస్సుకు వచ్చేసరికి ఆ కుటుంబానికి ఏటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేస్తాయి. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆడబిడ్డ భవిష్యత్తుకు సామాజిక భద్రత కల్పించడం ఈ పథకం వెనుక ఉన్న అసలు రహస్యం. ఇది కేవలం ఒక బహుమతి కాదు, ఆ పసిపాపకు ఇచ్చే ఒక పచ్చని ఆస్తి. గ్రామంలోని గర్భిణీలు మరియు బాలింతలకు సైతం సర్పంచ్ సునీత ధైర్యాన్ని నూరిపోస్తున్నారు. ఆడపిల్ల పుడితే భయపడాల్సిన అవసరం లేదని, తను గ్రామ పెద్దగా ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తున్నారు. దీనివల్ల గ్రామంలోని ప్రజల్లో మానసిక మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు అనంతపేటలో ఆడపిల్ల పుట్టిందంటే అది ఆ ఇంటికి మాత్రమే కాదు, మొత్తం గ్రామానికే ఒక పెద్ద పండుగలా మారుతోంది.

గ్రామస్తులంతా సర్పంచ్ సునీత ఉదారతను వేనోళ్ల కొనియాడుతున్నారు. పదవి అనేది అధికారం చెలాయించడానికి కాదు, సమాజ సేవ చేయడానికి అని ఆమె నిరూపించారని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా మహిళా సంఘాలు మరియు సామాజిక కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక చిన్న గ్రామ సర్పంచ్ తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం నేడు జాతీయ స్థాయి నేతలకు కూడా ఆదర్శంగా నిలిచింది. అనంతపేటలో మొదలైన ఈ చిరు ప్రయత్నం రేపు రాష్ట్రవ్యాప్త విప్లవంగా మారే అవకాశం ఉంది. ఆడపిల్లల సంరక్షణలో ప్రభుత్వం ఇచ్చే పథకాలకు తోడుగా, ఇలాంటి వ్యక్తిగత ప్రయత్నాలు కూడా తోడైతే సమాజంలో మార్పు త్వరగా వస్తుంది. సర్పంచ్ సునీత వంటి మనసున్న మనుషులు ప్రతి గ్రామంలో ఉంటే, ఆడబిడ్డల భవిష్యత్తు ఎప్పుడూ సురక్షితంగా ఉంటుంది. శ్రీగంధం సువాసనల మధ్య అనంతపేట ఆడబిడ్డల భవిష్యత్తు వెలిగిపోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.



## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన మనందరి లక్ష్యం కావాలి

- కార్పొరేటర్ మునిగడప పద్మ
- 16వ డివిజన్లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో మంగళవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన మనందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. హిందువులకి భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్ గ్రంధాలు ఎలాగో భారతీయులందరికీ భారత రాజ్యాంగం ఒక గ్రంథము లాంటిదని ఈ గ్రంథాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అందరివాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. చట్టానికి లోబడి పని చేసేటట్లుగా పౌరులందర్నీ ఒక క్రమశిక్షణ మార్గంలో భారత రాజ్యాంగం నడిపిస్తుందని ఆమె అన్నారు. ఎక్కడైతే అవమానాలను ఎదుర్కొన్నారో అదే దేశంలో ప్రజలు ఆయన్ని నేటికీ కీర్తించటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని 16 వ డివిజన్ పౌరులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పౌర నాయకులు సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ సరోజ, నీలవేణి, షహనాజ్ బేగం, హాజరయ్య ఈశ్వరయ్య, దుర్గయ్య, తోగరు నరేందర్, సత్యనారాయణ, జుత్తుక దిలీప్, శనిగరపు నరేష్, పి ఎస్ ఎన్ మూర్తి, బట్టు శ్రీనివాస్, ఆల్లగొండ గోపి,రామ్ రాకేష్, వాసం బాబు, తిట్ల దివాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

## సింగరేణి డైరెక్టర్లు తిరుమలరావు, వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని సింగరేణి డైరెక్టర్లు తిరుమలరావు, వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డైరెక్టర్(ఈ అండ్ఎం)ఎం.తిరుమలరావు, డైరెక్టర్(పి అండ్ పి)కే.వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణీయులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి మహాజ్ఞాని బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు దేశ సమైఖ్యతను ఆకాంక్షించిన మహనీయుడని కొనియాడారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సూచించారు. అంబేద్కర్ నిర్దేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం అంబేద్కర్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఆశయాలను పాటిస్తూ మన ముందు తరాలకు కూడా ఆయన ఆశయాలను తెలియజేయాలని కోరారు. అంబేద్కర్ ముఖ్యంగా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజాస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షతకు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను అవరోధాలను అధిగమించారని తెలిపారు. వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు డాక్టరేట్లు చేసి సామాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపారాని ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మన రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదే విధంగా



సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మార్గనిర్దేశంలో మనం నూతన బొగ్గు గనులను ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. ఐక్యంగా పని చేస్తూ సంస్థకి 202627 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని ఉత్పత్తి చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని కోరారు. పూర్తిస్థాయి పని గంటలు సద్వినియోగం చేసుకోని యంత్రాలను పూర్తి సమయం వినియోగిస్తే 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి నుండి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ప్రతి కార్మికుడు అధికారి "ఇది నా కంపెనీ దీన్ని నేను కాపాడుకోవాలి" అనే పట్టుదలతో ఆలోచనతో ముందుకు పోవాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రతినిది కే.కమలాకర్, కార్పొరేట్ ఎస్టి లైసన్ ఆఫీసర్ కే.హాతిరామ్, సింగరేణి ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వర రావు, సింగరేణి ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ గంగారపు లింగ మూర్తి, ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ బి.కృష్ణ మూర్తి, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, సివిల్ సెక్యూరిటీ ఇతర అధికారులు ఎస్సి ఎస్టి సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్.. సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం.. ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యఅతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. విద్య ఆర్థిక నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని "ఒక వ్యక్తి - ఒక ఓటు" అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. కుల మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్ మహా :** బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని జాతీయ మాల మహానాడు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి రవివర్మ అన్నారు వారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి గారు ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు గారు BRS మాజీ సర్పంచ్ కోడియం వెంకటేశ్వర్లు గారు సెక్రటరీ నాగిరెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ దివ్య పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో,BRS గ్రామ అధ్యక్షులు అంతోటి రమేష్, ఐటీసీ మాల కమ్యూనిటీ అధ్యక్షులు బొప్పని ప్రభాకర్ రెండవ వార్డ్ నెంబర్ ఉసిల్ల రాజేష్, అంతోటి నాగ రాజ్, గుర్రం సురేష్, ఈర్రి వెంకన్న, కొట్టే భాస్కర్. పిల్లలు, గ్రామస్తులు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు





## సారపాక గ్రామ పంచాయతీలో భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

**బూర్గంపహాడ్ మహా :** ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు,భారతరత్న,అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన అపరమేధావి డా.బి.ఆర్. అంబేద్కర్. భారత రాజ్యాంగ పితామహుడు,భారతరత్న,అఖండ మేధావి,సామాజిక విప్లవకర్త,న్యాయ కోవిదుడు, గొప్ప ఆర్థికవేత్త, హక్కులు,రిజర్వేషన్ల ప్రధాత, దళిత,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సంధర్భంగా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ సారపాక గ్రామ సర్పంచ్ గుగులోత్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నె దారి రమేష్ ఘనంగా నివాళులు ఆర్పించారు. ఆయనతోపాటుఎంపీడీఓ, meo,పాలకవర్గ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పలువురు ఆయనకు నివాళులర్పించారు. ఇంటర్ లో ర్యాంకులు సాధించిన పలువురు విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపి సత్కారం చేసారు.

# మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీలో అంబేద్కర్ వేడుకలు

## అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకకు హాజరైన మాజీ జడ్పిటిసి

**బూర్గంపహాడ్ మహా :** బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీలో అంబేద్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి, ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బూర్గంపాడ్ మండలం మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గారు, అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని నిర్మించి సమ సమాజాన్ని స్థాపించారు అన్నారు, బడుగు బలహీన వర్గాలు జీవితాలకు ఆశ జ్యోతి అంబేద్కర్ గారు అన్నారు, ఈ రోజు మహిళలు ఇంటి నుంచి బయటకు వచ్చి చదువుకొని అన్ని రంగాలలో ముందంజ లో ఉండటానికి అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం మాత్రమే అని అన్నారు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు అన్నారు, మేధస్సు మాత్రమే సమాజాన్ని మార్చగలదు అని అలుపెరగని కృషి చేసి బలహీన వర్గాలను విద్యా వంతులుగా చేశారు అన్నారు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారిని తరతరల వరకు మర్చిపోలేని స్థిర స్థాయిలో నిలిచి పోయారు అన్నారు, ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గారు, స్థానిక సర్పంచ్ బొర్రా సుభద్ర, ఉప సర్పంచ్ పొక్కుల రవి, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, అనుబంధ సంఘ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, మహిళలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు





## తాటి మహాలక్ష్మి నాలుగో వర్ధంతి సందర్భంగా నివాళులు

**బూర్గంపహాడ్ మహా :** అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తన కుమార్తె శే. తాటి మహాలక్ష్మి నాలుగో వర్ధంతి సందర్భంగా తన నివాసం సారపాక లో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆమెను స్మరించుకున్నారు .ఈ కార్యక్రమంలో బాలి శ్రీహరి, సైదులు, పొట్రూ ఏసుబాబు, నాగు తదితరులు పాల్గొని తాటి మహాలక్ష్మి సేవలను గుర్తుచేసుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

## మణుగూరులో భారీ ర్యాలీ.. మహనీయుడికి ఘన నివాళులు..

**మణుగూరు, మహా :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని మణుగూరు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, సంఘాల నాయకులు, అధికారులు, న్యాయవాదులు భారీగా పాల్గొని అంబేద్కర్కు నివాళులు అర్పించారు.

**- ప్రజాభవన్లో నివాళులు – ర్యాలీకి శ్రీకారం..**

మణుగూరు ప్రజాభవన్లో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం డీజేతో ప్రజాభవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఎస్డీపీవో రవీందర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

**అంబేద్కర్ భావజాలమే మార్గదర్శి.. : వక్తలు**

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు, అధికారులు, నేతలు, వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అంటరానితన నిర్మూలన, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గం చూపారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం సాధించిన గొప్ప నాయకుడని కొనియాడారు.

**సమాన హక్కుల కోసం నిరంతర పోరాటం**

అంబేద్కర్ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని వక్తలు తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు ఆయన చూపిన మార్గం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్డిపిఓ రవీందర్ రెడ్డి సిఐ నాగరాజు తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎస్సై లు అశ్వాపురం మండల యూత్ కాంగ్రెస్ నేతలు ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ చెరుకుపల్లి దుర్గారావు, చింతల కృష్ణ, రవి, నానాజీ, గోల్డ్ రవి, సీతయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, తుడుం దెబ్బ నేతలు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, అధికారులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం నాయకులు వేల్పుల నరేష్, మద్దెల భద్రయ్య, శివ సైదులు, గురజాల గోపి, సామాజిక కార్యకర్త కే రవి తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు



**భద్రాచలం మహా :** భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, దేశ తొలి న్యాయ శాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ శ్రీ పోదెం. వీరయ్య , భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవితమాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించి, ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కల్పించిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ .ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టి, ఎస్ సి, బి సి జేఏసీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు చర్యలు..



- టిడిపి సెంటర్లో డెలినేటర్ పోల్స్ ఏర్పాటు..
- షాపు యజమానులకు అవగాహన..

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మణుగూరు పోలీసులు చర్యలు ప్రారంభించారు. ముఖ్యంగా రద్దీగా ఉండే టిడిపి సెంటర్లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతుండటంతో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

**డెలినేటర్ పోల్స్తో ట్రాఫిక్ సర్దుబాటు..**

పట్టణంలోని టిడిపి సెంటర్ పరిసరాల్లో రహదారిపై వాహనాల అనియంత్రిత పార్కింగ్ వల్ల తరచూ ట్రాఫిక్ జామ్లు ఏర్పడుతున్నాయి. దీనికి పరిష్కారంగా పోలీసులు రహదారి పక్కన ట్రాఫిక్ డెలినేటర్ పోల్స్ను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా వాహనాల కదలికలకు స్పష్టమైన మార్గం ఏర్పడి ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు వీలు కలుగుతుంది.

**షాపు యజమానులకు హెచ్చరికలు – సూచనలు..**

ఈ సందర్భంగా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి షాపు యజమానులతో మాట్లాడి ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు. షాపులకు వచ్చే కస్టమర్లు వాహనాలను రహదారిపై అడ్డంగా పార్క్ చేయకుండా చూసుకోవడం షాపు యజమానుల బాధ్యత అని స్పష్టం చేశారు. పోల్స్ను దాటి వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ట్రాఫిక్ సమస్యలు – ప్రధాన కారణాలు..**

పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణాలను డిఎస్.పి రవీందర్ రెడ్డి తెలిపారు. రోడ్లపై అనియంత్రిత పార్కింగ్, షాపుల ముందు వాహనాల నిలుపుదల, రద్దీ ప్రాంతాల్లో నియమాలు పాటించకపోవడం, చిన్న రహదారులపై భారీ వాహనాల రాకపోకలునివారణకు సూచనలు పట్టించుకోవడం వలనే సమస్య తలెత్తుతుందన్నారు. రహదారిపై వాహనాలను నిలపకుండా నిర్ణీత స్థలాల్లో పార్కింగ్ చేయాలని, ట్రాఫిక్ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. షాపు యజమానులు తమ కస్టమర్లకు పార్కింగ్పై అవగాహన కల్పించాలన్నారు. రద్దీ సమయాల్లో అనవసరంగా వాహనాలు నిలపకూడదని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని పోలీసులు తెలిపారు. నియమాలు పాటిస్తేనే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్, సీఐ నాగబాబు, ఎస్ఐలు నగేష్, శ్రావణ్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో పల్నాటి వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురుకృష్ణ, న్యాయవాదులు సావిత్రి, చిర్ర రవికుమార్, లావణ్య, వాసవి తదితరులు పాల్గొన్నారు.

## దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్ మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బివి రాజు, కళ్యాణి సూచనల మేరకు భద్రాద్రి జిల్లా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు పూజల లక్ష్మి ఆదేశాల మేరకు ఉపాధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు,రొట్టె పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ ముక్కోటేశ్వరరావు, వారి ఆసుపత్రి బృందం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షురాలు కందుల సుజాత,పినపాక నియోజకవర్గం అధ్యక్షురాలు హలావత్ శారద బూర్గంపహాడ్ మండల అధ్యక్షురాలు చెల్లి గంజి మంగ,పినపాక నియోజకవర్గం ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముదిగొండ వరలక్ష్మి,జయమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# యుద్ధంతో ఇరాన్‌లో మహా విధ్వంసం



మధ్య ప్రాచ్యంలో రగిలిన యుద్ధ జ్వాలలు ఇరాన్ దేశాన్ని ఒక నిప్పుల కొలిమిలా మార్చేశాయి. శత్రు దేశాల క్షిపణి దాడులు, డ్రోన్ల విన్యాసాల వల్ల ఇరాన్ సాధించుకున్న దశాబ్దాల అభివృద్ధి ఒక్కసారిగా బూడిదలో కలిసిపోయింది. ఇరాన్ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఈ యుద్ధం వల్ల దేశానికి సుమారు రూ. 25 లక్షల కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా తేలింది. ఈ భారీ అంకె విన్న అంతర్జాతీయ సమాజం ఒక్కసారిగా నిశ్చేష్టురాలైంది. ఒక దేశపు బడ్జెట్ కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా ఉన్న ఈ నష్టం, ఆ దేశ పునర్నిర్మాణం ఎంతటి క్లిష్టతరమైన పని అని స్పష్టం చేస్తోంది. ఈ నష్టం కేవలం భవనాలు, వంతెనల కూల్చివేతకు మాత్రమే పరిమితం కాలేదు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసే చమురు క్షేత్రాలు, రిఫైనరీలు మరియు పారిశ్రామిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడులు దేశాన్ని పక్షవాతానికి గురిచేశాయి. విద్యుత్ గ్రిడ్‌లు, తాగునీటి సరఫరా వ్యవస్థలు ధ్వంసం కావడంతో సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు సైతం ఈ దాడుల నుంచి తప్పించుకోలేకపోయాయి. ఇరాన్ అంతటా ఇటు ఆర్థిక వ్యవస్థ, అటు సామాజిక మౌలిక సదుపాయాలు పూర్తిగా నేలమట్టం కావడంతో కోలుకోవడానికి మరో రెండు దశాబ్దాల సమయం పడుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇరాన్ ప్రభుత్వం విడుదల చేసిన ఈ రూ. 25 లక్షల కోట్ల నష్టం అనేది కేవలం మంచుకొండ కొన మాత్రమేనని అధికార వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, క్షేత్రస్థాయిలో ఇంకా అనేక ప్రాంతాల్లో సర్వే నిర్వహించాల్సి ఉందని వారు స్పష్టం చేశారు. బాంబు దాడుల వల్ల భూమి లోపల దెబ్బతిన్న కమ్యూనికేషన్ లైన్లు, భూగర్భ జల వనరుల నష్టాన్ని లెక్కగడితే ఈ సంఖ్య అనూహ్యంగా పెరిగే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో తుది నివేదిక వెలువడే నాటికి ఈ నష్టం రెట్టింపు అయినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

యుద్ధం వల్ల కలిగిన ఈ అపార నష్టానికి బాధ్యులైన దేశాలను ఇరాన్ వదిలిపెట్టేలా లేదు. తమ దేశంపై అకారణంగా దాడులు చేసి, అమాయక ప్రజల ప్రాణాలతో ఆడుకున్న దేశాల నుంచి నష్టపరిహారం కోరుతామని ఇరాన్ విదేశాంగ శాఖ గంభీరంగా ప్రకటించింది. అంతర్జాతీయ న్యాయస్థానాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని, తమ దేశ పునర్నిర్మాణానికి అవసరమైన ప్రతి పైసాను శత్రు దేశాల నుంచే వసూలు చేస్తామని స్పష్టం చేసింది. ఈ డిమాండ్ ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల్లో సరికొత్త రగడకు దారితీస్తోంది. బాధ్యతాయుతమైన దేశాలు ఈ విధ్వంసానికి సమాధానం చెప్పాల్సిందేనని ఇరాన్ పట్టుబడుతోంది.

యుద్ధం సృష్టించిన ఈ ఆర్థిక సంక్షోభం ఇరాన్ ప్రజలను దారిద్ర్యంలోకి నెట్టేస్తోంది. ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకడం, కరెన్సీ విలువ పడిపోవడంతో సామాన్యుడికి ఒక్క పూట భోజనం కూడా గగనమైపోతోంది. లక్షలాది మంది ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. పరిశ్రమలు మూతపడటంతో ఉత్పత్తి రంగం కుప్పకూలిపోయింది. ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిలిపివేసి, నిధులన్నింటినీ పునర్నిర్మాణానికి మళ్లించాల్సి వస్తోంది. ఈ పరిణామాలు ఇరాన్ అంతర్గత భద్రతకు కూడా సవాలుగా మారుతున్నాయి. ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని చల్లార్చడం ఇప్పుడు పాలకులకు తలకు మించిన భారంగా మారింది. అంతర్జాతీయంగా చమురు ధరలపై కూడా ఈ యుద్ధ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. ఇరాన్ చమురు ఎగుమతులు నిలిచిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. ఇరాన్ నష్టం కేవలం ఆ దేశానికే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా కుదిపేస్తోంది. సముద్ర మార్గాల్లో రవాణా నిలిచిపోవడంతో అంతర్జాతీయ వాణిజ్యం కుంటుపడింది. ఈ విధ్వంసం వల్ల ఏర్పడిన వెలితిని పూడ్చడానికి ప్రపంచ దేశాల సహకారం అవసరమని, అయితే ఇరాన్ మాత్రం తన ఆత్మగౌరవాన్ని వదులుకోబోమని చెబుతోంది. సహాయం కంటే బాధ్యుల నుంచి పరిహారం పొందేందుకే మొగ్గు చూపుతోంది. పర్యావరణ పరంగా కూడా ఇరాన్ కోలుకోలేని నష్టాన్ని చవిచూసింది. చమురు బావుల దగ్ధం వల్ల వెలువడిన విషపూరిత వాయువులు వాతావరణాన్ని కలుషితం చేశాయి. అనేక పచ్చని ప్రాంతాలు యుద్ధ భూములుగా మారి ఎడారిని తలపిస్తున్నాయి. బాంబుల నుంచి వెలువడిన రసాయనాలు భూమిని నిస్సారంగా మార్చేశాయి. ఈ పర్యావరణ నష్టాన్ని లెక్కగట్టడం ప్రస్తుతానికి సాధ్యం కాకపోయినా, రాబోయే తరాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. మనుషుల ప్రాణాలే కాదు, ఆ దేశపు ప్రకృతి సిద్ధమైన వనరులు కూడా ఈ పోరులో బలైపోయాయి. చివరగా, ఇరాన్ ప్రకటించిన ఈ ప్రాథమిక నష్టం ఒక హెచ్చరిక లాంటిది. యుద్ధం గెలిచినా, ఓడినా మిగిలేది కేవలం స్మశాన వైరాగ్యమేనని ఈ ఘోర విధ్వంసం నిరూపిస్తోంది. రూ. 25 లక్షల కోట్ల నిధులతో ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, కానీ ఆ నిధులు ఇప్పుడు కూలిన భవనాలను సరిచేయడానికే సరిపోవని ప్రపంచం గుర్తించాల్సి ఉంది. ఇరాన్ తన గాయాలను మాన్పుకుని మళ్ళీ ఎప్పుడు నిలబడుతుందో కాలమే సమాధానం చెప్పాలి. కానీ శత్రు దేశాల నుంచి పరిహారం కోసం ఇరాన్ చేస్తున్న పోరాటం మాత్రం అంతర్జాతీయ వేదికలపై సెగలు పుట్టించడం ఖాయం. యుద్ధం ముగిసినా, దాని తాలూకు ఆర్థిక, సామాజిక యుద్ధం ఇప్పుడే మొదలైంది.

**- మహా డెస్క్**

## హస్తినలో నరేందర్ రెడ్డి

# రాజకీయం

### 16న రాజ్యసభ ఎంపీగా ప్రమాణ స్వీకారం

### ఎగువ సభలో మారనున్న తెలంగాణ రాజకీయ ముఖచిత్రం



**(మహా ప్రత్యేకం)**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వేం నరేందర్ రెడ్డి పేరు ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నీడలా ఉంటూ, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన ఆయనకు దక్కిన ఈ ఎంపీ పదవి ఒక రాజకీయ పురస్కారంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నెల 9వ తేదీతో భారత రాష్ట్ర సమితి కి చెందిన ఎంపీ పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలో వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎటువంటి అడ్డంకులు లేకుండా అత్యంత వ్యూహాత్మకంగా సాగిన ఈ ఎన్నిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీలో ఆయనకున్న పట్టును మరియు ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని చాటిచెప్పింది.

ఈ నెల 16 నుంచి పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. అదే రోజున వేం నరేందర్ రెడ్డి ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజ్యసభ చైర్మన్ సమక్షంలో ఆయన పదవీ స్వీకారం చేస్తారు. రాష్ట్ర సమస్యలపై ఎగువ సభలో గళం విప్పేందుకు, ముఖ్యంగా విభజన హామీలు మరియు రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు నరేందర్ రెడ్డి ఒక బలమైన ఆయుధంగా మారుతారని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఆయన అనుభవం మరియు రాజకీయ పరిణతి ఢిల్లీ స్థాయిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం కేవలం ఒక వ్యక్తిగత వేడుకగా కాకుండా తెలంగాణ ప్రభుత్వ బలప్రదర్శనగా నిలవబోతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొనబోతుండటంతో ప్రాముఖ్యత పెరిగింది. రేవంత్ రెడ్డితో నరేందర్ రెడ్డికి ఉన్న దశాబ్దాల అనుబంధం దృష్ట్యా, ఈ విజయాన్ని ఆయన తన సొంత విజయంగా భావిస్తున్నారు. అందుకే ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని పార్టీ భావిస్తోంది. రాష్ట్రం నుంచి భారీ సంఖ్యలో ప్రతినిధులు ఢిల్లీకి తరలివెళ్లేందుకు ఇప్పటికే విమాన టిక్కెట్లు బుక్ అయ్యాయి.

కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాకుండా రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు దాదాపు సగం మంది మంత్రులు ఢిల్లీ బాట పట్టనున్నారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లాల నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు పెద్ద ఎత్తున ద్వితీయ శ్రేణి నాయకులు హస్తినకు చేరుకోనున్నారు. తెలంగాణ భవన్ ఇప్పటికే అతిథుల రాకతో కళకళలాడుతోంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజ్యసభలో జరుగుతున్న మొదటి అతిపెద్ద ప్రమాణ స్వీకార వేడుకగా ఇది నిలిచిపోనుంది.

రాజకీయంగా ఈ నియామకం తెలంగాణలో గులాబీ పార్టీకి మరో గట్టి దెబ్బగా కనిపిస్తోంది. గత పదేళ్లుగా రాజ్యసభలో గులాబీ పార్టీ హవా కొనసాగగా, ఇప్పుడు ఒకటొకటిగా ఆ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో చేరుతున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ పదవీకాలం ముగిసిన వెంటనే ఆ స్థానాన్ని కైవసం చేసుకోవడం ద్వారా కాంగ్రెస్ తన రాజకీయ ఆధిపత్యాన్ని చాటుకుంది. వేం నరేందర్ రెడ్డి వంటి బలమైన నాయకుడు ఎగువ సభలో ఉండటం వల్ల అటు పార్టీకి, ఇటు ప్రభుత్వానికి ఢిల్లీలో ఒక కవచంలా పనిచేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే పార్లమెంట్ సెషన్లలో ఆయన ప్రసంగాలు ఎలా ఉండబోతున్నాయో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఇన్‌ఫ్లుయెన్సర్ అవ్వడం ఎలా?

***సోషల్ మీడియాలో మీరు తరచూ ఇన్‌ఫ్లుయెన్సర్లను చూస్తూనే ఉంటారు. లైఫ్‌స్టైల్ నుంచి వినోదం వరకు ఈ ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ అద్భుతమైన 'స్టోరీ టెల్లింగ్'తో ఫాలోవర్లను కట్టిపడేస్తుంటారు. అందుకు తగ్గట్టుగానే లక్షల్లో డబ్బు సంపాదిస్తున్నారు. లగ్జరీ కార్లు కొంటున్నారు. అవి చూసి మనకి కూడా ఇన్‌ఫ్లుయెన్సర్ అవ్వాలనిపిస్తూ ఉంటుంది. మన ప్రతిభను కనబరుచుకుని, డబ్బులు సంపాదించాలని ఉంటుంది. కానీ ఎలా మొదలుపెట్టాలి? ఎక్కడి నుంచి మొదలుపెట్టాలి? అన్న విషయాల్లో చాలా మంది వెనకడుగు వేస్తుంటారు. వీరులో మీరూ ఉన్నారా? అయితే ఇది మీకోసమే.***



ఇన్‌ఫ్లుయెన్సర్ అవ్వాలంటే ముందుగా రెండు విషయాలు గుర్తుపెట్టుకోవాలి. ఒకటి.. ఎవరైనా ఇన్‌ఫ్లుయెన్సర్ అవ్వొచ్చు. రెండు.. ఇన్‌ఫ్లుయెన్సర్ అవ్వడం అంత సులభం కాదు. మీరు గమనిస్తే చాలా లైఫ్‌స్టైల్ వ్లాగర్లు ఉంటారు. కానీ వారిలో కొద్ది మంది మాత్రమే లక్షల ఫాలోవర్స్‌తో, లక్షల సంపాదనతో దూసుకెళుతుంటారు. వీరిలో ఒకరిగా నిలవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వాటిని ఇక్కడ వివరంగా తెలుసుకోండి, మీరూ ఒక ఇన్‌ఫ్లుయెన్సర్ అయిపోండి..

### అసలు ఆదాయం ఎంత ఉంటుంది?

ముందు డబ్బు గురించి మాట్లాడుకుందాము. చాలా మందికి ఉండే పెద్ద అనుమానం— ఈ ఇన్‌ఫ్లుయెన్సర్లు అసలు నెలకు ఎంత సంపాదిస్తున్నారు? అని. ఇండియాలో లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లుయెన్సర్ సంపాదన మూడు రకాలుగా ఉంటుంది:

### ఏ. యూట్యూబ్ యాడ్ రెవెన్యూ

ఇండియాలో లైఫ్‌స్టైల్ వ్లాగ్స్‌కు సగటున 1,000 వ్యూస్‌కు రూ. 20 నుంచి రూ. 60 వరకు వస్తుంది. మీకు నెలకు 10 లక్షల వ్యూస్ వస్తే: రూ. 30,000 రూ. 50,000 వరకు సంపాదించవచ్చు.

### బీ. బ్రాండ్ కొలాబరేషన్స్ (పెద్ద ఆదాయం ఇక్కడే!)

ఇన్‌ఫ్లుయెన్సర్లు కేవలం యూట్యూబ్ యాడ్ రెవెన్యూపై ఆధారపడరు. వీరికి ప్రత్యేకంగా బ్రాండ్ కొలాబరేషన్స్ ఉంటాయి. ప్రమోషన్స్ కోసం ఇవి ఎక్కువ చెల్లిస్తుంటాయి.
నానో ఇన్‌ఫ్లుయెన్సర్ (5 వేలు 20 వలు ఫాలోవర్స్): ఒక వీడియోకి రూ. 5,000 నుంచి రూ. 15,000.
మైక్రో ఇన్‌ఫ్లుయెన్సర్ (50వేలు 200వేలు ఫాలోయర్స్): ఒక వీడియోకి రూ. 30,000 నుంచి రూ. 1.5 లక్షలు.
మెగా ఇన్‌ఫ్లుయెన్సర్ (1మిలియన్+ ఫాలోయర్స్): ఒక్కో ఇంటిగ్రేటెడ్ వీడియోకి రూ. 3 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు.

### సీ. అఫీలియేట్ మార్కెటింగ్

మీరు వాడే మేకప్ కిట్, కిచెన్ గ్యాడ్జెట్స్ లేదా బట్టల లింక్స్ డిస్క్రిప్షన్‌లో ఇవ్వడం ద్వారా నెలకు అదనంగా రూ. 10,000 రూ. 50,000 సంపాదించవచ్చు. అంటే.. ఒక సగటు లైఫ్‌స్టైల్ వ్లాగర్ (సుమారు 1 లక్ష సబ్‌స్క్రైబర్లు ఉండి, మంచి వ్యూస్ వస్తుంటే) నెలకు అన్ని మార్గాల ద్వారా రూ. 1.5 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు సంపాదించవచ్చు.

### ఈ 2026లో ఇన్‌ఫ్లుయెన్సర్ అవ్వడం ఎలా?

నేడు ఇన్‌ఫ్లుయెన్సర్ అంటే కేవలం ఫోటోలు దిగే వ్యక్తి కాదు, అదొక పవర్ ఫుల్ పర్సనల్ బ్రాండ్! లక్షలాది మందిని ప్రభావితం చేస్తూ, నెలకు లక్షల్లో సంపాదించే స్థాయికి చేరాలంటే మీరు ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళ్లాలి. ఆ సూత్రాల వివరణ ఇక్కడ ఉంది:

### 1. ఇన్‌ఫ్లుయెన్సింగ్‌ను ఒక వ్యాపారంగా భావించండి

చాలా మంది దీనిని కేవలం సరదాగా మొదలుపెడతారు, కానీ మీరు దీనిని ఒక 'బిజినెస్' లా చూడాలి. లక్ష్యాలు: మీరు దేని కోసం ఇన్‌ఫ్లుయెన్సర్ అవుతున్నారు? డబ్బు కోసమా? పాపులారిటీ కోసమా? స్పష్టత ఉండాలి.

### 2. మీ నిష్ గుర్తింపు

ఏది పడితే అది పోస్ట్ చేస్తే ఎవరూ చూడరు. మీరు దేనిలో ఎక్స్‌పర్ట్?
**ఉదాహరణకు:** గార్డెనింగ్, బడ్జెట్ ట్రావెల్, వంటలు, లేదా టెక్నాలజీ. మీకంటూ ఒక ప్రత్యేక శైలిని ఎంచుకోండి.

### 3. మీ ఆడియన్స్‌ను అర్థం చేసుకోండి

మీరు ఎవరి కోసం వీడియోలు చేస్తున్నారు? వారి వయస్సు ఎంత? వారికి ఏ సమస్యలు ఉన్నాయి? ఇతర ఇన్‌ఫ్లుయెన్సర్ పోస్టుల కింద వచ్చే కామెంట్లను చదవండి. అక్కడ జనం అడిగే ప్రశ్నలే మీ తదుపరి వీడియోకు టాపిక్స్!

### 4. పర్సనల్ బ్రాండ్‌ను సృష్టించండి

మీకంటూ ఒక ప్రత్యేకమైన 'వాయిస్' ఉండాలి. మీ పోస్టుల్లో వాడే రంగులు, ఫాంట్లు, మీరు మాట్లాడే తీరు చూస్తే.. పేరు చూడకుండానే ఇది మీ పోస్ట్ అని గుర్తుపట్టేలా ఉండాలి.

### 5. కంటెంట్ స్ట్రాటజీ అండ్ క్యాలెండర్

ముందస్తు ప్రణాళిక లేకపోతే సక్సెస్ రాదు! ఒక క్యాలెండర్ సెట్ చేసుకోండి:
సోమవారం: మోటివేషన్ లేదా మీ మార్నింగ్ రొటీన్.
బుధవారం: లైవ్ సెషన్ (ప్రశ్నలుసమాధానాలు).
శుక్రవారం: ఒక ఉపయోగకరమైన ట్యుటోరియల్.

### 6. ఆన్‌లైన్ ఉనికిని మెరుగుపరచండి (ఆప్టిమైజేషన్)

మీ సోషల్ మీడియా అకౌంట్లను 'బిజినెస్/క్రియేటర్' అకౌంట్లుగా మార్చండి. వీలైతే ఒక సొంత వెబ్‌సైట్, ఈమెయిల్ మార్కెటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోండి. ఇది బ్రాండ్‌ల దృష్టిలో మీ క్రెడిబిలిటీని పెంచుతుంది.

### 7. సరైన ప్లాట్‌ఫారమ్‌ను ఎంచుకోండి

అన్నింటా ఉండటం కంటే, ఒకటి రెండు ప్లాట్‌ఫారమ్‌లపై పట్టు సాధించడం ముఖ్యం.
యూట్యూబ్ : వివరణాత్మక వీడియోలు, ట్యుటోరియల్స్ కోసం.
ఇన్‌స్టాగ్రామ్ : ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, ఫోటోగ్రఫీ కోసం.

### 8. స్థిరత్వం (కన్సిస్టెన్సీ ఈజ్ కింగ్)

ఫలితాలు వెంటనే రావు. వారం రోజులు పోస్ట్ చేసి ఆపేయకండి. నిరంతరం కొత్త కంటెంట్‌ను పోస్ట్ చేస్తూ ఉంటేనే అల్గారిథమ్ మిమ్మల్ని సపోర్ట్ చేస్తుంది.

### 9. ఆడియన్స్ తో మమేకం అవ్వండి (ఎంగేజ్‌మెంట్)

కేవలం పోస్ట్ చేయడమే కాదు, మీ ఫాలోయర్లతో మాట్లాడండి.
వారి కామెంట్లకు రిప్లై ఇవ్వండి.
మీ స్టోరీల్లో పోల్స్ , ప్రశ్నలు అడగండి.
తోటి ఇన్‌ఫ్లుయెన్సర్ పోస్టులపై స్పందించండి.

### 10. బ్రాండ్ కొలాబరేషన్స్

మీరు ఎదిగే కొద్దీ బ్రాండ్లు మిమ్మల్ని సంప్రదిస్తాయి. లేదా మీరే నేరుగా బ్రాండ్‌లకు ఈమెయిల్ చేయవచ్చు.
**మీడియా కిట్:** మీ ఫాలోయర్లు ఎంత మంది? ఎంగేజ్‌మెంట్ ఎంత? అనే వివరాలతో ఒక ప్రొఫైల్ సిద్ధంగా ఉంచుకోండి.

### 11. నిరంతరం నేర్చుకోండి

సోషల్ మీడియా ట్రెండ్స్ నిమిషానికోసారి మారుతుంటాయి. కొత్త ఫీచర్లు, టూల్స్ గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోండి. ఏ వీడియో బాగా పనిచేస్తోంది? దేనిని జనం చూడటం లేదు? అనే అనలిటిక్స్ చూసి మీ స్ట్రాటజీని మార్చుకుంటూ ఉండండి.



# జేవిఆర్ఓసిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి ఏరియా జలగం వెంగళ రావు సింగరేణి ఉపరితల గనిలో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జే.వి.ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యం నుండి అంటరానితనంతో అవమానం పొంది, తోటి మనుషులతో వెలివేయబడి ఎన్నో కష్టాలు అనుభవించారని, తను పడిన కష్టం భావితరాలకు అంటకూడదని మహిళలు వంటింటికి మాత్రమే పరిమితం కాకుండా కార్మిక, కర్షక రంగాల్లో ప్రావీణ్యం పొందాలని అకుంఠిత దీక్షతో రాజ్యాంగం నిర్మించి అంబేద్కర్ దేశానికే తల మానికంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో




ఎస్.ఓ.ఎం రాజేశ్వరరావు, ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ బి.కోటేశ్వరరావు ఏ.ఐ.టీ.యూ.సీ బ్రాంచ్ సెక్రెటరీ సముద్రాల సుధాకర్, జే.వి.ఆర్ ఓ.సి ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రెటరీ సీతారామరాజు, నరసింహారావు, ఇక్బాల్, శ్రీధర్, సుదర్శన్, ఐ.వి రెడ్డి, ఎస్సీ,ఎస్టీ,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్ మహా :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పరమ పూజ్య , బోధిసత్వ, బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 134వ జయంతి పండుగను మహనీయుల జయంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు . ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు , గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు , గ్రామ పెద్దలు యువతి యువకులు , మహిళలు , కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా సాహెబ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలతో నివాళి అర్పించారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంద నాగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ద్వారానే అసమానతలు తొలగిపోయి ఆత్మగౌరవంతో జీవించే వెసులుబాటు ఉంటుందని బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ఆధారంగా ఇది రుజువు అయిందని వారి పోరాటాన్ని త్యాగాన్ని గుర్తుచేసుకొని హిత బోధ చేశారు .మండల తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు అని అందరి హక్కుల కోసం పోరాడిన మహా త్యాగి అని కొనియాడారు ముఖ్యంగా మహిళల హక్కుల కోసం వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడారు దాని ఫలితంగానే ఈనాడు స్వేచ్ఛ సమానత్వం పొందుతున్నామని తెలియజేశారు .మండల ఎస్సై మేడ ప్రసాద్ ఎంపీడీవో జమల రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించారని లింగ వర్ణ వర్గ బేధాలు లేకుండా ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదులు వేశారని వారి దీర్ఘ దృష్టిని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు అధికారులు ఎంఈఓ ఎంపిఓ ఏఎస్ఐ దేవ్ సింగ్, ప్రజా ప్రతినిధులు మరియు నిర్వాహక కమిటీ సభ్యులు భూపల్లి నరసింహారావు , కే.వి రమణ, దేపంగి రమణయ్య , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఇరుగు ఈశ్వరరావు , భజన సతీష్, ఇసంపల్లి సురేష్, పుట్టి ప్రసాద్, సెనగ కిరణ్, కేసుపాక ప్రవళిక , తోకల శ్రీనివాసరావు , బర్ల నాగమణి, గుద్దేటి ప్రవీణ్ కుమార్, బర్ల నరసింహారావు వాలదాసు సాలయ్య , కోట రమేష్, భజన ప్రసాద్, బబ్బు రాయుడు, గంగపురి చంద్రశేఖర్ , మంద ప్రసాద్, కేసుపాక సీతారాంబాబు , నందిపాటి పండు, బర్ల ముత్యం, బర్ల నాగేశ్వరరావు, కుమ్మరిపల్లి నాగరాజు, గంజి బలరాం , పెరుమాళ్ళ రాంబాబు రేవంత్ సాయి ,కువ్వారపు కోటి ,పాషా, గుద్ల వెంకీ , తోకల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల స్టేట్ ర్యాంకర్ ను అభినందించిన కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హనుమాన్ బస్తీకి చెందిన ఈ.సాత్విక ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్టేట్ ర్యాంకు సాధించటం విద్యార్థులందరికీ ఆదర్శం. సాధారణ మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్ ఉద్యోగి అయిన ఈ.సంతోష్ బాబు కుమార్తె ఇంతటి ఘనతను సాధించటంతో పాటు గురుకులంలో ఇంటర్ విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో ర్యాంకును సాధించినందుకు జిల్లా కలెక్టర్ సాత్వికను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాత్విక ఇంటర్ బైపీసీలో 1000కి 991 మార్కులు సాధించడం హర్షనియమన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యున్నతమైన ప్రతిభగల ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారనటానికి నిదర్శనం సాత్వికేనని ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివించే వారికి దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు సైతం ఎవరికి తీసిపోరని నిరూపించిందన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనుకున్న లక్ష్యాన్ని చేరేలా సాత్వికను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సాత్విక తండ్రి సంతోష్ బాబు సామాజిక సేవకుడిగా అందరికీ సుపరిచితుడైన ప్రాణదార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్ బాబు జిల్లా కలెక్టర్ అంకిత్ కు పూల మొక్క ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ బాబుతో పాటు సాత్విక మేనమామ యన్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన చర్ల బీఆర్ఎస్ మండల కమిటీ

**చర్ల మహా :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న,డా. బిఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా చర్ల BRS పార్టీ కార్యాలయం లో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు గారి ఆధ్వర్యంలో Dr BR అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. పేద, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గారు సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది.



భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమం లోబీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ రాము గారు తోటపల్లి మాధవరావు పంజా రాజు బత్తుల వీరన్న ఎడ్ల రామదాస్ కనుకు వీరభద్రం అలవాల కృష్ణయన్నమూరి సృజన్ కుక్కడపు సాయి చెన్నుమల్ల వంశీ ఆర్ఎంపీ రాజు నరసింహారావు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

# చర్ల టీ-10 క్రికెట్ టోర్నమెంట్ ఇనాగరేషన్ ఫైనల్ విన్నర్ టీజీఎండిసి

**చర్ల మహా :** చర్లలో నిర్వహించిన టీ10 క్రికెట్ టోర్నమెంట్ ఇనాగరేషన్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో టీజీఎండిసి జట్టు విజేతగా నిలిచింది, కాగా చర్ల పోలీస్ జట్టు రన్నర్‌గా నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీజీఎండిసి జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 85 పరుగులకు ఆల్ ఔట్ అయింది. అనంతరం 86 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చర్ల పోలీస్ జట్టు 74 పరుగులకు ఆల్ ఔట్ అయి, 11 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన శ్రీకాంత్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ అవార్డును కీర్తిశేషులు దొంతు శ్రీనివాస్ గారి జ్ఞాపకార్థం, వారి కుమారుడు దొంతు సాయి అందజేశారు. మ్యాచ్ అనంతరం విజేత టీజీఎండిసి జట్టుకు విన్నర్ ట్రోఫీని, రన్నర్‌గా నిలిచిన చర్ల పోలీస్ జట్టుకు రన్నర్ ట్రోఫీని తోటమల్ల బాలయోగి, కొట్టేరి శ్రీనివాసరెడ్డి, పోలిన లంక రాజు, కొత్తపల్లి ఆంజనేయులు, కొసరాజు కుమార్ రాజా, చేతుల మీదుగా అందజేశారు. ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడంలో ఆర్గనైజింగ్ కమిటీ బోళ్ళ వినోద్, కాక అని ఆలం ఈశ్వర్, మరియు చర్ల యూత్



# అంబేత్కర్ 135వ జయంతి ముఖ్య అతిధిగా సారపాక మాజీ సర్పంచ్ శ్రీ ధరావత్ చందు నాయక్

**బూర్గంపహాడ్ మహా :** అంబేత్కర్ 135 వ జయంతి " కార్యక్రమం లో భాగంగా "వెంకటరమణ సేవ సమితి సారపాక "వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేత్కర్ జయంతి వేడుకల లో ముఖ్య అతిధి గా సారపాక మాజీ సర్పంచ్ శ్రీ ధరావత్ చందు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేత్కర్ అందరి వాడు అని, ఆయన చూపిన మార్గం లో అందరం నడవాలి అని అన్నారు.డాక్టర్ బి. ఆర్. అంబేత్కర్ జీవిత కాలం లో ఆయన పడ్డ కష్టాలు ఇంకెవ్వరు పడకూడదు అని బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసి,ఆయన రాజ్యాంగ రచనలతో అందరికి సమానత్వం ఉండాలని సూచించారు అని ఆయన అన్నారు. సారపాక గ్రామం తన తండ్రి గారైనా స్వర్గీయ శ్రీ ధరవత్ రాజు గారి చేతుల మీదుగా ఎటు చుసిన 4 కిలోమీటర్లు విస్తరించ్చిందని ఆయన చేతుల మీదుగా పెరిగిన గ్రామం గా అభివృద్ధించారు.సారపాక ప్రజలకు ఎల్లవేళలా అందుబాట్లో ఉండి సేవలు అందిస్తాను అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమం లో" సేవ సమితి " అధ్యక్షురాలు దాసరి వెంకట రమణ, జానకమ్మ, రాణి, జె. బి. యూత్ యువకులు మోహన్, రాంబాబు, తుమ్మల కిరణ్, చెలికాని జర్జ్, గణేష్, శ్రీను, రంగా ఇంకా అంబేత్కర్ శ్రీ కృష్ణ నగర్ కాలనీ వాసులు, అధిక సంఖ్య లో పాల్గొన్నారు..



# రోడ్డు భద్రత పై అవగాహన (అరైవ్ అలైవ్) కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా ఎమ్మెల్యే
- ట్రాఫిక్ రూల్స్ పై ప్రతిజ్ఞ చేపించిన సీఐ శ్రీలక్ష్మి

**జూలూరుపాడు, మహా:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రోడ్డు భద్రత పై అవగాహన (అరైవ్ అలైవ్) కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల అధికారులతో పాటు, జూలూరుపాడు సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీలక్ష్మి రోడ్డు భద్రత నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా అందరూ పాటించాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనార్టీ తీరని పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. వాహనదారులంతా రోడ్డు నియమాలు పాటిస్తామని వారిచే ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవి, ఎంపీఓ తుల సీరామ్, లేళ్ళ వెంకటరెడ్డి, మంగీలాల్, అల్లడి నరసింహారావు, సుమంత్, మధుసూదన్ రావు, వేల్పుల నరసింహారావు, రామకృష్ణ, నాగరాజు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ లు నాయకులు, ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

- అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే
- అందరి ఆరాధ్యుడు అంబేద్కర్ ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**జూలూరుపాడు, మహా:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా చంద్రుగొండ క్రాస్ రోడ్ సెంటర్ లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ నూతన విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్థానిక అధికారులు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల వల్లనే మనమంతా నేడు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామని అన్నారు. ఆయన అందించిన రిజర్వేషన్ ఫలాల ద్వారానే నేడు మనమంతా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యామని గుర్తు చేశారు. దేశ ప్రజలందరి ఆరాధ్యుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన స్ఫూర్తిని కొనియాడారు. అదేవిధంగా అంబేద్కర్ యూత్, సిపిఎం, బిజెపి, ప్రజా సంఘాల తో పాటు, వివిధ ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలలో, గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

**నేలకొండపల్లి, మహా:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంగాపుర తండా పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోక్ణి పేర్కొన్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ లో మంగళవారం చలి వేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...రోజు రోజు కు పెరుగుతున్న వేసవి దృష్ట్యా ప్రజలు తాగునీటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎండలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఏదైనా పనులు ఉంటే ఉదయం త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. వడదెబ్బ అనుమానం వస్తే వెంటనే వైద్యులను సంప్రందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గ్రామ పెద్దలు తేజావత్ నాగేశ్వర రావు, ధర్మా, డి.కృష్ణ, శోభన్ బాబు, వీరన్న, తేజావత్ కోటియా, గోప, భాను తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సద్భావన సదస్సు

## ప్రజా ప్రతినిధులకు సత్కారం

**జూలూరుపాడు, మహా:** భారతరత్న బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సామాజిక సద్భావన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ ప్రచార ప్రముఖ్ పార్థసారథి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికి, వర్గానికి సంబంధించిన వ్యక్తి కారని, దివ్యమైన భారతను కలగన్న దార్శినికుడని, చిన్నప్పటినుండి ఎన్నో అవమానాలను, అంటరానితనాన్ని ఎదుర్కొని ఉన్నత చదువులు చదివిన గొప్ప మేధావి అని, ఆయన అన్నారు. రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన మహనీయుడు అని రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అయిన ఆశయాలను సాధించాల్సిన బాధ్యత మనపై ఉంది అని తెలిపారు. ఇలాంటి సామాజిక సద్భావన సమావేశాలు ప్రతి మండలంలో జరగాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోడె శ్రీరాములు, జిల్లా కార్యవాహ, వార అమర్నాథ్, ఖండ సహకార్యవాహ, మద్దిబోయిన నాగరాజు, ఖండ సామాజిక సమరసత ప్రముఖ్, యలమద్ది సాయికృష్ణ, ఖండ ప్రచార ప్రముఖ్, సంఘం నాగరాజు, కొడెం సీతా కుమారి, ఎక్స్ వైస్ ఎంపీపీ, కొర్సా రమేష్ అనంతారం సర్పంచ్, చింత జగన్నాథం సూరారం సర్పంచ్, గంగావత్ నవీన్ వినోభా నగర్ సర్పంచ్ ,బూక్య ప్రసాద్ అన్నారుపాడు సర్పంచ్, బానోత్ సుమలత సాయిరాం తండా సర్పంచ్ , తాటి సువార్త శంబునిగూడెం సర్పంచ్, గలిగె సింధు నల్లబండబోడు సర్పంచ్, మంగీలాల్ గాంధీనగర్ సర్పంచ్, వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ వినోద్ నగర్, చంద్రబాబు గుండ్లరేవు సర్పంచ్, సుబ్బారావు వెంకన్నపాలెం ఉప సర్పంచ్, సురేందర్, వేణుగోపాల రావు, ముత్తయ్య, బచ్చల అశోక్ కుమార్, ఉసికల వెంకటేశ్వర్లు, సంధ్య, సుజాత, కళావతి, వాణిశ్రీ, పి నరసింహారావు, గోగ్గల లక్ష్మయ్య, ఈర్ల నరసింహారావు, వడ్డే నరసింహారావు, బోడ భీమారావు ,తోట శ్రీనివాస్ జమలయ్య, గుమ్మడి మహేష్, నల్లముతి నరసింహారావు, ఇర్పా రామారావు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీపురం సమీపంలో రోడ్డు ప్రమాదం ఒకరికి తీవ్ర గాయాలు

**బూర్గంపహాడ్ మహా :** మంగళవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో బూర్గంపాడు మండల పరిధిలోగల పోలవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయ పడ్డారు. ఏన్కూర్ మండలం.జన్నారం గ్రామానికి చెందిన వెంగళరావు రామవరం లో నివాసం ఉంటున్నాడు. భద్రాచలం ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా ఉద్యోగం చేస్తున్నారు. డ్యూటీ కి వెళ్తున్న క్రమంలో అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం అతను ప్రయాణిస్తున్న బైకును ఢీ కొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది.ఈ ఘటనలో వెంగలరావు తీవ్ర గాయాలకు గురయ్యారు. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా, ఈఎంటి జ్యోతి , పైలెట్ విజయ్ భాస్కర్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితునికి ప్రాథమిక చికిత్స అందించి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గ మధ్యలో మరణించినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. వేగ నియంత్రణ పాటిం చడం, జాగ్రత్తగా వాహనాలు నడపడం ద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు రోడ్డు భద్రత చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# ప్రజాశ్రేయస్సు కోసం పరితపించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ : ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, మహా :** ప్రపంచం గర్వించదగ్గ మహా మేధావి ,ప్రజా శ్రేయస్సు కోసం పరితపించిన మహా జ్ఞాని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మండల పరిదిలోని మందలపల్లి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాల్వంచ డియస్పీ సతీష్‌కుమార్ , అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ,స్థానిక పోలీసు యసై .సాయికిషోర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపుగా 400మంది అంబేద్కర్ అభిమానులు ,వివిద సంఘాల నాయకులు , కార్యకర్తలు, సంఘ సంస్కర్తలు ,యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి పై ద్విచక్ర వాహనాల తో జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వ మత సమానహక్కుల కోసం అనాడే భారత రాజ్యాంగం లిఖించిన మహా మేదావి అంబేద్కరుడని గుర్తు చేశారు. నేటి రాజకీయ రిజర్వేషన్లు ,ప్రాంతాల విభజన , అడ్మినిస్ట్రేషన్ ,హక్కులు ,భాధ్యతలు వంటి కీలకమైన అంశాలను అప్పట్లోనే రాజ్యాంగ బద్దంగా రూపొందించిన మహా జ్ఞానవంతుడు అన్నారు.



### అంబేద్కర్ సాక్షిగా ప్రమాదాలను అరికడదాం.: డియస్పీ సతీష్

రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సాక్షిగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాల్వంచ డియస్పీ సతీష్ కుమార్ కోరారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ లు ధరించాలని సూచించారు. రోడ్లపైకి వాహనాలతో ప్రయాణం చేసే సమయంలో అన్నివిదాలుగా అర్హతలు కలిగి ఉండాలని ,మన అజాగ్రత్త వలన మరొకరి కుటుంబాలను ప్రమాదంలో కి నెట్టకూడదని హితవుపలికారు. అంబేద్కర్ అనే మహా వ్యక్తి ఏదో ఒక సామాజిక వర్గానికి మాత్రమే చెందిన వారు కాదని ,ప్రతి ఒక్కరూ ఆయనను గౌరవించుకోవాలసిన భాధ్యత భారతీయులందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో సామాజిక యువ సేవకులు పాలడుగుల అబ్బులు ,ప్రముఖ వక్త డాక్టర్ కొచ్చర్ల శ్రీనివాస్ ,యంపిడివో రవీంద్ర రెడ్డి ,యంఇఓ జగపతిరావు , సామాజిక విశ్లేషకులు వాడే వీరస్వామి ,ఆదివాసి నాయకులు కొర్సా వెంకటేష్ ,పాండు ,రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి పడమట నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా నర్సాపురం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులతో పాటు, పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యప్ప భక్తుల సహాయ సహకారాలతోటి అయ్యప్ప జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి సంవత్సరం సుమారు 50 మంది స్వాములు అయ్యప్ప మాల ధరించి శబరి మల యాత్ర చేసి, అయ్యప్ప స్వామిని దర్శించుకుంటున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి కార్యక్రమాలకు, అన్నదాన కార్యక్రమానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులందరికీ అయ్యప్ప సేవా సమితి తరపున పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లబోయిన విశ్వనాద్, ఆర్. ఎం.పి డాక్టర్ నాగేశ్వరరావు, సాదం వీరస్వామి, బచ్చల సారయ్య, మాలోత్ వంశి, వణుకురి భద్రారెడ్డి, గరిడేపల్లి వంశీ, ధరబోయిన రవి, దబ్బాకట్ల నర్సింహారావు, తెల్లబోయిన కోటేశ్వరరావు, భూక్యా అశోక్ తో పాటు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతోత్సవాలు జరిపిన బార్ అసోసియేషన్

**దమ్మపేట ,ఏప్రిల్ 14 మహా :** స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళి మోహన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు మాట్లాడుతూ సమానత్వం కోసం, అంటరాని తనం రూపు మాపటం కోసం అంబేద్కర్ చేసిన చట్టాలు గురించి, వాటి ఔన్నత్యాన్ని గురించి ప్రతీ వారు తెలుసుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత గా ,ప్రపంచ మేధావిగా ఎన్నో కీర్తి శిఖరాలను అందిపుచ్చుకున్న మహోన్నత వ్యక్తి యొక్క జయంతి వేడుకలను తన ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన సందర్భంగా కొనియాడారు. ఆ మహనీయుని సేవలను చర్చించుకోవడానికి ఎంతసమయమైనా చాలదని ,ప్రతిఒక్కరూ అంబేద్కర్ ని గౌరవించి పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బార్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి శ్యామ్ సుధాకర్ , సెక్రటరీ తుమ్మ రాంబాబు , సీనియర్ లాయర్ ఆడమ్స్ , కోశాధికారి తామా.బాలరాజు , దమ్మపేట న్యాయవాదులైన కాలం.సంధ్యా రాణి , సంజయ్ , ఉదయ్ కుమార్ , అప్పారావు , భవానీ కృష్ణ యాదవ్, దర్గావలి , అరుణ కుమారి , శ్వేత తదితరులు పాల్గొన్నారు.



# స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన ఆర్యవైశ్య ఆణిముత్యం

**దమ్మపేట ,మహా :** దమ్మపేట కు చెందిన దారా చంద్రశేఖర్ ,హారిక ల కుమార్తె చైత్ర ఇంటర్ ఫలితాల లో ఏకంగా స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచింది. హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూప్ లో 470 మార్కులకు గాను 468మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లో ద్వితీయ స్థానంలో నిలిచింది. కళాశాల అధ్యాపక బృంధానికి ,తల్లిదండ్రులకు కీర్తిప్రతిష్టలు పెంపొందించిన చైత్ర ను పలువురు ఆర్యవైశ్య సంఘాల నేతలు శుభాకాంక్షలతో ముంచెత్తారు. వారిలో వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దారా మల్లిఖార్జున రావు ,ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ , మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి రామభద్రరావు , కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్ ,పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు దారా సత్యప్రసాద్ , ప్రదీప్ ,దారా వెంకటేశ్వరరావు ,బచ్చు రవికుమార్ , పసుమర్తి సత్యనారాయణ ,కుసుమ ,దారా జ్యోతి హర్షం వ్యక్తం చేసినవారిలో ఉన్నారు.



## మరణించిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి..**

**రాజేంద్రనగర్, మహా :** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రి పురం దానమ్మ జోపిడి ప్రాంతంలో పరమేశ్వరి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ( ఎస్ హెచ్ జి ) లో 15 సంవత్సరాల నుండి పారిశుద్ధ్య కార్మికురాలిగా పిబాలమణి, ( 50 ) విధులు నిర్వహిస్తున్నారు.పెద్ద షాపూర్ (గ్రామం) శంషాబాద్ (మండలం) ఆమెకు నలుగురు ఆడపిల్లలు మంగళవారం ఉదయం అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి బాలమణి ప్రార్థివ దేవానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. కుటుంబ సభ్యులకు అండగా తను ఉంటానన్నారు.కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని కుటుంబం సభ్యులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలన్నారు.తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా



ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అధికారులకు తో మాట్లాడి మరణించిన కార్మికురాలి కుటుంబానికి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి వనంపల్లి జైపాల్ రెడ్డి, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ) లు విక్రమ్, శ్రీకాంత్, వెంకటేష్, మండల ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి టి ఆనంద్, సాయిలు, రాజు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పెద్ద షాపూర్ గ్రామనికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు 20వేల రూపాయలు అందజేశారు.కార్మికుల ఆకస్మికంగా మరణిస్తే వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం పరిధిలోని పెద్ద తూప్రా గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞషాలి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్, వార్డు సభ్యులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ బాబా సాహెబ్ మన భారత దేశ చరిత్ర లో స్వర్ణ అక్షరాలతో లిఖితమైందని, బహుజన వాదానికి వారు చేసిని కృషిని కొనియాడారు. వారి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబెర్ చిలకమర్రి నర్సింహా, మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా,



ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డు సభ్యులు, అశోక్, నరేష్, శివ,చిన్న కేశవ్, రాజు, శశికాంత్, బొగ్గుల లక్ష్మయ్య, అంకం కుమార్ యాదవ్, గోపాల్ నాయక్, దాసు, దిద్యాల గౌతమ్, దిద్యాల కుమార్,దిద్యాల నర్సింహా,మైల కుమార్, దిద్యాల సాయి బాబా,నల్లోల కృష్ణ, సురేష్, రాములు, చరణ్, మైల శివ, నగేష్, చిర్ర రాజు, చిర్ర దాసు, నవీన్ వంశీ, గిరి వర్ధన్, మోడీ బద్రి , శ్రీనివాస్ రవి తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ జోన్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ జోన్ పరిధిలోని సంఘిగుడాలో జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు కోలాన్ ప్రదీప్ రెడ్డి,కోన్నమొల్ల శ్రీనివాస్, డిసిసి మాజీ డైరెక్టర్ బుర్కుంటా సతీష్, మంచర్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, జయసింహతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాత, బహు ముఖ ప్రజ్ఞాశాలి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికిచేసిన సేవలను మరువలేమన్నారు. కార్యక్రమంలో బిక్షపతి యాదవ్, మహేందర్, అర్జున్ యాదవ్, శంకరయ్య, నాగరాజు, శ్రీశైలం, పాండురంగారెడ్డి, యాదగిరి, అర్జున్, యాదయ్య



యాదవ్, సురేష్, సా్రా బాలరాజు గౌడ్, మహేష్ యాదవ్, శ్రీనివాస్, మహమ్మద్, మల్లేష్ ముదిరాజ్, హనుమంతు ముదిరాజ్, సుధాకర్, వెంకట్ రెడ్డి, రాజేందర్, గుంటి చరణ్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన దారిలో అందరం నడవాలి...

**నియోజకవర్గ ఇన్చార్జి తోకల..**

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ జోన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగాజిల్లా అధ్యక్షులు పి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసిభారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ మహనీయుడు చూపిన బాటలో యువకులందరూ ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్ర



మంలో ఉత్సవ కమిటీ సభ్యులు,శంషాబాద్ ముఖ్య నాయకులు ప్రశాంత్, నందకిషోర్ గుప్తా, బత్కు కు శ్రీనివాస్ యాదవ్, వంశీ యాదవ్, రాహుల్, విజేందర్, శ్రీకాంత్, బండి శ్రీనివాస్, గొల్లపల్లి స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ జోన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా లో ఉత్సవ కమిటీ రాచమల్ల చిట్టిబాబు ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,నిరటి రాజు, మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, మహేందర్ రెడ్డి లు,కిట్టు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆ మహనీయుడు చూపిన



దారిలో యువకులు ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్ పల్లి నరేందర్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొబ్బిలి కృష్ణ, శేఖర్ ముదిరాజ్, నజీర్, మిట్టు, డేవిడ్, మెరుగు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంచిరెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ఎమ్మెల్యే రంగారెడ్డి

- నియోజకవర్గ ప్రజల కోసం వంద పడకల ప్రభుత్వ దవఖాన....
- కరీముల్లా ఖాన్ భూములలో 1000 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం....
- బినామీ పేర్లతో పేదల భూములతో సొమ్ము చేసుకున్నారు....
- త్వరలో తట్టిఖానా భూముల అక్రమాలను వెలికి తీస్తాం...
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ప్రజాభవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... గత సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు చిత్తుగా ఓడించిన కిషన్ రెడ్డి తీరు మారలేదని ఆయన అన్నారు. గత 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన కిషన్ రెడ్డి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యాడని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకే తనపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెప్తామని, రాబోయే ఎన్నికలలో డిపాజిట్ కూడా రాకుండా చేస్తామని అన్నారు.



నియోజకవర్గ ప్రజల కోసం వంద పడకల ప్రభుత్వ దవఖాన

నియోజకవర్గ కేంద్రంలో గత బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు లేక కుటుంబ నియంత్ర ఆపరేషన్లు చేయడంతో, వైద్యం వికటించి అమాయక మహిళలు చనిపోయిన ఘటన కిషన్ రెడ్డి హయాంలోనే జరిగింది. వారికి నాటి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని వారికోసం ప్రతిపక్షంలో ఉండి పోరాడిన గత ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదు అని మండిపడ్డారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో ప్రజల యొక్క ఆరోగ్యం పట్ల దూరదృష్టితో ఆలోచించి, ఆ యొక్క ఆస్పత్రికి నేలమట్టం చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వంద పడకల ఆసుపత్రిని నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు.

**కరీముల్లాఖాన్ భూములలో 1000 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం**

ఇబ్రహీంపట్నం డిపో పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని, మాజీ పట్వారి జైన్ శ్రీరామ్ రెడ్డితో కలిసి ఆ యొక్క కరీముల్లా ఖాన్ భూమిని మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి, కాజేసిన సంగతి నియోజకవర్గ, జిల్లా ప్రజలకు తెలిసిన విషయమేనని ఎమ్మెల్యే అన్నారు. ఈ యొక్క ప్రభుత్వ భూమిని వదిలే ప్రసక్తే లేదని ఇట్టి స్థలంలో నియోజకవర్గంలోని పేద ప్రజలకు ప్రభుత్వం చేత ఇంటి జాగా ఇప్పించి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి తీరుతామని, ఈ యొక్క భూమి పంచాయతీ కోర్టులో ఉందని దీనికోసం కిషన్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేయడం జరుగుతుందని, త్వరలో కోర్టు తీర్పు రావడం జరుగుతుందని, ఇప్పటికే ఈ యొక్క భూమిలో ఏర్పాటు చేసిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయకుండా కలెక్టర్ ద్వారా నిలిపివేయడం జరిగిందని ఎమ్మెల్యే రంగారెడ్డి తెలిపారు. తట్టిఖాన భూములలో జరిగిన అక్రమాలను త్వరలో వెలికి తీస్తామని, రైతులను మోసగించి అక్రమాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్యే రంగారెడ్డి అక్రమార్కులను హెచ్చరించారు.

**బినామీ పేర్లతో పేదల భూములతో సొమ్ము చేసుకున్నారు....**

ఫార్మాసిటీ భూములలో బినామీల పేర్లతో పేద ప్రజల యొక్క భూములను నొక్కేసి వచ్చిన సొమ్మును దాచుకున్నారని తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే మండిపడ్డారు. బడుగు బలహీన వర్గాల పట్ల దళితుల పట్ల ఒక చులకన భావం ఉంటుందని, దళితులంటే బానిసలు అనే ఆలోచన అహంకారంతో మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి వ్యవహరిస్తారని, ఎమ్మెల్యే మండిపడ్డారు. గతంలో బడుగు బలహీన వర్గాల పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను, గత ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో ప్రజల వద్ద నుంచి భూములను సేకరించడం జరిగింది. ఇందులో భాగంగా ఒక రైతుకు ఐదు ఎకరాలు ఉంటే మూడెకరాలకే డబ్బులు చెల్లించి, మిగతా రెండు ఎకరాలు బిఆర్ఎస్ నాయకులు వాళ్ళ ఖాతాలో జమ చేసుకోవడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఇలాంటి అక్రమాలు ఫార్మా భూములలో చాలావరకు జరిగాయని, వాటన్నింటిని గుర్తించి ఆ యొక్క భూములకు సంబంధించిన రైతులు ఎవరైతే ఉన్నారో వారికి, ఈ యొక్క అక్రమార్కుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి ఇప్పించడం జరుగుతుందని, ఫార్మా భూములలో అక్రమాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు.

నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపాలిటీలలో, గ్రామాలలో ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు అందించడం జరిగిందని చాలా వరకు నిర్మాణాలు చేపట్టి పూర్తి కావడం జరిగిందని ఆయన అన్నారు. పేద ప్రజలకు ప్రజా సర్కార్ అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని రాబోవు కాలంలో పేదల కోసమే మరిన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. మాజీ ఎమ్మెల్యే తనపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేదంటే తగిన రైతులు బుద్ధి చెప్తామని ఎమ్మెల్యే రంగారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏసి శేఖర్ గౌడ్ మామ కౌన్సిలర్లు నీళ్ల భానుగౌడ్, రాందాస్, శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ డి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి గల మహిపాల్, రాచర్ల వెంకటేశ్వర్లు, కప్పరి చందు, మహమ్మద్ గౌస్, పెదగారి శ్రీకాంత్, సొప్పరి రవి టోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

- ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్
- బాబాసాహెబ్ ఆశయ సాధనే మన లక్ష్యం

**మొయినాబాద్ మహా:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బైక్ ర్యాలీ నిర్వహించి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల



మన్ననలు పొందారన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పదంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే
- త్వరలో అంబేద్కర్ భవనాన్ని పూర్తి చేస్తాం
- 25 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం..
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాధురి శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన నియోజకవర్గ ప్రజలు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించి, ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కల్పించిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఇప్పటికే అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టడం జరిగిందని, రాబోయే అంబేద్కర్ జయంతి వరకు భవనం పూర్తిచేసుకుని భవనం ముందు 25 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే రంగారెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం హెడ్ క్వార్టర్ కావడం సరైన రోడ్లు లేకపోవడం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని నేడు అంబేద్కర్ చౌరస్తా యొక్క రూపురేఖలు మార్చడం జరుగుతుం



దని, ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సరైన రీతిలో రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, దీంతో ఇబ్రహీంపట్నం రూపురేఖలే మారుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చెరువు కట్టను అతి సుందరంగా నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. రాబోవు కాలంలో నియోజకవర్గానికి అనేక నిధులు వెచ్చించి ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో సమస్యలు లేకుండా చూసే బాధ్యత తనదని చెప్పారు. ఇప్పటికే 100 కోట్లతో సర్కార్ దవాఖానను నిర్మించడం జరుగుతుందని రెండు సంవత్సరాలలో నిర్మాణ పనులు పూర్తిచేసి దవఖానకు వచ్చే రోగులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ సరైన వైద్యులచే సరైన వైద్యం అందే విధంగా ప్రభుత్వం ప్రజల పక్షాన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి నియోజకవర్గం అభివృద్ధిని నీరు గారి చెందని ఆయన మండిపడ్డారు రాబోయే రోజులలో నియోజకవర్గ ప్రజలు సంక్షేమ ఫలాలు అందించడంతోపాటు, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రంగారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ మామ, భూపతిగల్ల మహిపాల్, రాచర్ల వెంకటేశ్వర్లు, ముత్యాల రాజశేఖర్ రావు, ఏఎంసి డైరెక్టర్ రాజు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు మురళి, ప్రవీణ్, బుగ్గరాములు, అంబేద్కర్ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**యాదాద్రి భువనగిరి, మహా :**డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి,వైస్ చైర్మన్ మంజుల,గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక బాబురావు ,ప్రజా ప్రతినిధులు, యస్ .సి సంఘం సభ్యులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ మహనీయుని జయంతిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా జరుపుతున్నందుకు అందరికీ నా యొక్క నమస్కారములు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషిచేయాలని అన్నారు.అంబేద్కర్ చిన్నప్పటి నుంచే అనేక సామాజిక వివక్షలు, కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, విద్యపై ఆసక్తిని కోల్పోకుండా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదిగారు.విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు.డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రతి



పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని గొప్ప మహానుభావుడని అన్నారు.దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారు.భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూబడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి అంబేద్కర్ బాటలో మనమందరం ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సంఘ నాయకులు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన సర్పంచ్

**బాకారం సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్**

**మొయినాబాద్ మహా:** మండలంలోని బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని రోజులుగా 5 వార్డు లో అండర్ డ్రైనేజ్ సమస్యలు ఉండడంతో వార్డు ప్రజలు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకొని బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి వార్డు సభ్యులు రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలవారీగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా పనులు చేపట్టడం జరుగుతుంది అని సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి



గౌడ్, శ్రీకాంత్ గజానంద్ రెడ్డి, తిరుపతి కరోబర్ జగన్నాథ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు....

**నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

**యాదగిరిగుట్ట, మహా:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి నివాళులర్పించారు..ఆ తర్వాత రోడ్డు భద్రత లో భాగంగా అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం



చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి, భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారని చెప్పారుప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప కృషి అన్నారు...సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది. "విద్య పొందండి,సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం.ప్రభుత్వం కూడా అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా పేదలు, దళితులు, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది.ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది.యువత అంబేద్కర్ గారి ఆశయాలను స్పూర్తిగా తీసుకుని చదువులో ముందుండి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి.చివరగా, మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలన్నారుఈ కార్యక్రమంలో దళిత నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వలిగొండలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**వలిగొండ మహా :** వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి సంగిశెట్టి క్రిస్టఫర్ ఎస్సై యుగంధర్ గౌడ్ఎంపీడీవో జలంధర్ రెడ్డి తాసిల్దార్ దశరథ శీలం స్వామి సాయిని యాదగిరి గాజుల ఆంజనేయులు జోగు అంజయ్య మారగోని శ్రీనివాస్ చెరుకు శివయ్య చిలుకూరి సత్తిరెడ్డి ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నల్లచెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి, మహా:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పారుతుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్లచెరువు నిండిపోవడం వల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువ పూర్తిగా ప్రక్షాళనకు లోనై, స్వచ్ఛమైన కాలువగా మారుతుందని తెలిపారు. దీనివల్ల పట్టణంలో పరిశుభ్రత పెరుగుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

## కోటి విలువైన బాబా నవరతన్ పాన్ మసాలా రికవరీ

### దొంగతనం కేసు చేధించిన ఆలేరు పోలీసులు

**ఆలేరు, మహా:** దొంగతనానికి గురైన సూమారు ఒక్క కోటి రూపాయల విలువైన బాబా నవరతన్ పాన్ మసాలా కేసును ఆలేరు పోలీసులు చేధించారు...ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు SHO యాలాద్రి మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారుడిల్లీ నోయిడా నుండి హైదరాబాద్ కు కంటైనర్ లో బాబా నవరతన్ పాన్ మాసాలా 296 కాటెన్ ల లోడ్ తో వస్తు డ్రైవర్ సద్దామ్ దూరాలోచనతో హైదరాబాద్ కు చెందిన తన స్నేహితుడు పిలిపించుకొని మరో DCM లోకి ఆలేరు ప్రాంతంలో మార్చి హైదరాబాద్ చెంచల గూడలోని గోదాం దాచ్చారు...అయితే పాన్ మసాల కంపెనీ ఓనర్ దొంగ తనం విషయం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి కేసును అతి త్వరలోనే చెందించి 233 పాన్ మసాల కాటన్లు స్వాధీనం చేసుకున్నారు...డ్రైవర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపి పరారీ వున్న అతని స్నేహితుడు



సిరాజ్ కోసం గాలిస్తున్నట్లు సిఐ యాలాద్రి తెలిపారు... కేసును చేధించిన ఎస్ ఐ వినయ్ తో పాటు పోలీసులను ఆయన అభినందించారు...

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే

## బీర్ల అయిలయ్య,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

**యాదాద్రి భువనగిరి, మహా :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు , వంగపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులులు మంగళవారం ఆవిష్కరించారు..అనంతరం జిల్లా చిన్న కందుకూరు గ్రామంలో సిసి రోడ్డు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడ ప్రారంభించి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చైతన్య రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో 'యూటీఎఫ్' అగ్రగామి ..

- రాజ్యాంగ స్ఫూర్తితోనే సంఘాల నిర్మాణం..
- ఏప్రిల్ 17న నల్ల బ్యాడ్జీలతో నిరసనలకు పిలుపు..
- టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి..



**నల్లగొండ, మహా :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 'అధ్యయనంఅధ్యాపనంసామాజిక స్పృహ' లక్ష్యాలుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF) ఆవిర్భవించిందని ఆ సంఘం రాష్ట్ర నేతలు స్పష్టం చేశారు. మంగళవారం నల్లగొండలోని జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాస్ చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ఫలితంగానే సంఘాల నిర్మాణం సాధ్యమైందన్నారు. అన్ని కేడర్ల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ నిరంతరం శ్రమిస్తోందని గుర్తు చేశారు. గత నాయకుల త్యాగాల వల్ల నేడు ఉపాధ్యాయ లోకం అనేక ప్రయోజనాలను పొందుతోందని వారి ఉద్యమ స్ఫూర్తిని నేటి యువతరం అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి మాట్లాడుతూ 2014 ఏప్రిల్ 13న కేవలం 43 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ సంఘం నేడు 40 వేలకు పైగా సభ్యత్వంతో రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమాన్ని శాసించే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. రాజ్యాంగం విఫలమైతే అది పాలకుల తప్పే తప్ప రాజ్యాంగ లోపం కాదని అంబేద్కర్ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పాలకులు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ లౌకికత్వానికి, సమానత్వానికి విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ తీరుపై మండిపడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చావ రవి డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన వారి పెండింగ్ బిల్లులను ఏకమొత్తంగా చెల్లించాలని తక్షణమే పీఆర్సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల సాధన కోసం ఉద్యోగ జేఏసీల ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న నల్ల రిబ్బన్లతో నిరసనలు, మే 5న జిల్లా స్థాయి ఆందోళనలు నిర్వహిస్తామని ప్రకటించారు. మే 14న తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని అవసరమైతే పెన్ డౌన్ సమ్మెకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాప్రా రాష్ట్ర అధ్యక్షుడు పి.కృష్ణమూర్తి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి లక్ష్మారెడ్డి, కార్యదర్శులు పెరుమాళ్ళ వెంకటేశం, సొంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వి. బంగారయ్య, పి. నాగరాజ్జున, కుకడాల గోవర్ధన్, శాంతి కుమార్, నర్రా సరళ, సుభాషిణి, పద్మ, అరుణ, వేదశ్రీ మరియు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే చిన్న రాష్ట్రాల ఏర్పాటు: మంత్రి కోమటిరెడ్డి..

**నల్గొండ, మహా :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే చిన్న రాష్ట్రాల ఏర్పాటు, తద్వారా అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రపంచ వ్యాప్తంగా దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని కొనియాడారు. అనంతరం డీఈఓ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదువు విలువను చాటిచెప్పిన అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగానే బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడంతో పాటు, ఇంటర్ జూనియర్ కళాశాలలు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వంటి సంస్థలను బలోపేతం చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులో అన్ని కులమతాల వారికి నాణ్యమైన విద్య నందించేందుకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్' పాఠశాలలను అందుబాటులోకి తెస్తున్నామని నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధి పరిచి దానికి 'అంబేద్కర్ సర్కిల్'గా నామకరణం చేయనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రభుత్వం కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తోందని అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. వేదికపై ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, వై.అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, వివిధ దళిత సంఘాల నాయకులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.





**తిప్పర్తిలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ..**

**తిప్పర్తి, మహా :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేదవాడి చేతిలో ఒక బ్రహ్మాస్త్రం వంటిదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ. 70 లక్షలతో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ల కాంస్య విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు.అనంతరం రూ. 10.75 కోట్లతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్‌ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. మహిళలకు ఓటు హక్కు కల్పించడంలో అందరికీ విద్యను చేరువ చేయడంలో అంబేద్కర్ కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున రూ. 200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్' పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ ఎస్ఎల్బీసీ కాలనీలో చేపట్టిన పాఠశాలను ఈ ఏడాది డిసెంబర్ నాటికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు.



## సినిమా వార్తలు | MOVIE NEWS



## టాలీవుడ్ బిగ్ ప్రాజెక్ట్ లోకి అలియా భట్

బాలీవుడ్ ప్రముఖ నటి అలియా భట్ మరోసారి టాలీవుడ్‌కు రానుందని ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో పలు కథనాలు బాలీవుడ్ మీడియాలో రావడం విశేషం. రాబోయే పాన్-ఇండియా తెలుగు చిత్రంలో ఒక కీలక పాత్ర కోసం అలియా భట్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇది ఖరారైతే ఇండస్ట్రీలో సంచలనంగా మారనుంది. ఆపై ఈ ప్రాజెక్ట్‌కు దేశవ్యాప్తంగా బలమైన ప్రచారం జరుగుతుంది. అయితే, ఏ సినిమాలో అలియా నటించనున్నారనే అంశం చాలామందిలో ఆసక్తి నెలకొంది. ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'డ్రాగన్' (ప్రచారంలో ఉన్న టైటిల్).. ఈ ప్రాజెక్ట్‌లో అలియా భట్ కీలకపాత్రలో నటించనున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ మూవీలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తున్న విషయం తెలిసిందే.. అయితే, ఆలియా కోసం ఒక కీలకమైన, పవర్‌ఫుల్ పాత్రను దర్శకుడు ప్రశాంత్ నీల్ డిజైన్ చేసినట్లు తెలుస్తోంది . ఆలియా భట్ గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్' మూవీలో సీతగా కనిపించిన విషయం తెలిసిందే. ఆలియా భట్, శార్వరీ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ 'ఆల్ఫా' లో కూడా ఆమె పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుంది. ఇందులో అనిల్ కపూర్, బాబీ డియోల్ ప్రధాన పాత్రల్లో నటించారు. 'ది రైల్వేమెన్' ఫేమ్ శివ్ రైవల్ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా నిర్మించారు. వైఆర్ఎఫ్ (యశ్ రాజ్ ఫిల్మ్స్) స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన సినిమా ఇది. ఈ చిత్రంలో ఆలియా, శార్వరీ స్పై రోల్స్‌లో నటించారు. ఈ సినిమాను ఈ ఏడాది జూలై 10న రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు.



## బాలనటిగా ఫుల్ ఫేమస్.. కానీ ఇప్పుడేం చేస్తుందంటే?

సినిమాలోకి ఎంతోమంది వస్తుంటారు. అంతేమంది మెల్లగా తెరమరుగైపోతుంటారు. అయితే గుర్తింపు రాక సైడ్ అయిపోతే ఓకే గానీ ఫేమస్ అయినా సరే కొందరు మూవీస్ చేయడం తగ్గించేస్తుంటారు. ఈమె కూడా అలాంటిదే. ఎందుకంటే చిరంజీవి లాంటి స్టార్ హీరో సరసన నటించి నటిగా అరంగేట్రం చేసింది. ఇప్పుడు యాక్టింగ్ పూర్తిగా పక్కనబెట్టేసింది. మరి ఈ అమ్మాయిని గుర్తుపట్టారా? ఎవరో చెప్పేయమంటారా? పైన కనిపిస్తున్న నటి పేరు శ్రియ శర్మ. హిమాచల్ ప్రదేశ్‌కి చెందిన ఈమె ఐదారేళ్లకే పలు యాడ్స్ చేసింది. అలా దర్శకుల దృష్టిలో పడి ఎనిమిదేళ్లకే నటిగా మారింది. చిరు 'జై చిరంజీవ' సినిమాతో బాలనటిగా అరంగేట్రం చేసింది. తర్వాత తమిళ, కన్నడ, హిందీలోనూ పలు చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా చేసింది. తెలుగులో అయితే మహేశ్ 'దూకుడు', రామ్ చరణ్ 'రచ్చ', నాని 'ఎటో వెళ్లిపోయింది మనసు' తదితర మూవీస్‌లో కనిపించింది. అయితే గాయకుడు, నిర్మలా కాన్వెంట్ సినిమాల్లో హీరోయిన్‌గా అదృష్టం పరీక్షించుకున్న శ్రియ.. ఇవి ఫ్లాప్ అయ్యేసరికి యాక్టింగ్ పక్కనబెట్టేసినట్లు తెలుస్తోంది. 2016లో చివరగా 'నిర్మలా కాన్వెంట్' మూవీలో కనిపించింది. అప్పటినుంచి కొత్తగా ఏ మూవీ లేదా యాడ్ గానీ చేయలేదు. ఇదే టైంలో రచయితగా మారి 'కర్మ బ్యాక్ ఫైర్డ్' అనే బుక్ రాసింది. రీసెంట్‌గా 29వ ఏడాదిలోకి అడుగుపెట్టిన ఈమె, తన ఫొటోలని పోస్ట్ చేసింది. అలా మరోసారి సోషల్ మీడియా డిస్కషన్‌లోకి వచ్చింది. 20 ఏళ్ల పాటు సినిమాలు చేసిన శ్రియ.. భారతీయ భాషల్లో 150కి పైగా యాడ్స్‌లో నటించడం విశేషం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com